http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

మంగళవారం 11 ఫిబ్రవరి 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## నువు మళ్లీ గెలిస్తే రాజకీయాలు వదిలేస్తా

- ఒక్కో రైతుకు ప్రభుత్వం రూ. 17,500 బాకీ ఉంది
- రాష్ట్రంలో 25 శాతం మంది రైతులకు  కూడ రుణమాఫీ కాలేదు
- తమ హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాల్లో రైతుబంధు వేశాం
- ఈ ప్రభుత్వం ఒక్కొక్క రైతుకు 17 వేల 500 రూపాయలు బాకీ ఉంది
- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కొడంగల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం

నారాయణపేటజిల్లా

ఏడాదిగా కొడంగల్‌లో దుర్యోధనుడి పాలన సాగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.సోమవారం(ఫిబ్రవరి10) కోస్గిలో జరిగిన బీఆర్ఎస్ 'రైతుదీక్ష'లో కేటీఆర్ మాట్లాడారు.'ఇక్కడ కురుక్షేత్ర యుద్ధం సాగుతోంది. 14 నెలలుగా రేవంత్‌రెడ్డి తన కుటుంబ సభ్యుల కోసం పని చేస్తున్నాడు. అల్లుడికి కట్నం కోసం లగచర్ల భూములు గుంజుకున్నాడు. కుట్రతో అదానీకి,తన అల్లుడి కంపెనీకి భూములు ఇస్తున్నాడు. బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్టు చేయించారు.లగచర్ల బాధితుల తరపున బీఆర్ఎస్ ఢిల్లీలో పోరాడింది. గిరిజనులు తలచుకుంటే రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో - మిగతా3లో

# హస్తంలో కిరికిరి?

- కాంగ్రెస్‌లో ఏం జరుగుతోంది?
- పదేళ్ల తర్వాత రాకరాక అధికారం వచ్చింది.
- మరి దాన్ని నిలుపుకోవాలంటే ఏం చేయాలి.. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలన్నారు
- మరి కాంగ్రెస్ వచ్చింది.. కానీ పార్టీలో ఏం జరుగుతోంది?
- బలంగా ఉన్నామనే చెప్పుకోవాలి.. లోపాలుంటే అంతర్గతంగా సరిదిద్దుకోవాలి.
- ఒక్క లైన్‌పై ఉండాల్సిన పరిస్థితుల్లో లైన్ దాటితే ఏమవుతుంది అనుకోవచ్చు. కానీ జరిగేది జరుగుతుంది



హైదరాబాద్

తెలంగాణ ఇచ్చిన పార్టీగా పదేళ్ల తర్వాత రాకరాక అధికారం వచ్చింది. మరి దాన్ని నిలుపుకోవాలంటే ఏం చేయాలి.. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలన్నారు. మరి కాంగ్రెస్ వచ్చింది.. కానీ పార్టీలో ఏం జరుగుతోంది? ఏడాదికే జనంలో పలచన అయిపోయేంతగా లుకలుకలు బయటపడాలా? బలహీనంగా ఉన్నా.. బలంగా ఉన్నామనే చెప్పుకోవాలి.. లోపాలుంటే అంతర్గతంగా సరిదిద్దుకోవాలి.. కానీ బహిరంగ విమర్శలు దేనికి? అందరికీ నచ్చే.. అందరూ మెచ్చే నిర్ణయాలే కదా ఇప్పుడు జరుగుతున్నాయి. అంతిమంగా ప్రజలకు మేలు జరిగేవే చేస్తున్నారు కదా.. ఒక్క లైన్ పై ఉండాల్సిన పరిస్థితుల్లో లైన్ దాటితే ఏమవుతుంది అనుకోవచ్చు. కానీ జరిగేది జరుగుతుంది. అందుకే అందరినీ ఒక్కతాటిపైకి తెచ్చేందుకు నిర్వహించిన సీఎల్పీ సమావేశం చాలా ప్రశ్నలకు సమాధానమిచ్చింది. ప్రజాప్రతినిధుల మధ్య సఖ్యత పెరిగేలా వాతావరణం కల్పించింది.రాజకీయ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఎవరైనా సలహాలు, సూచనలు ఇస్తే తప్పకుండా తీసుకోవాలి. ఎదుటివారు చెప్పేది సీఎం సావధానంగా వింటున్నారు. అందరికీ అందుబాటులో ఉన్నారు. ఎవరు వచ్చినా కాదనకుండా కలుస్తున్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి లేదు కదా. తమ నియోజకవర్గానికి ఇది కావాలి అని వెళ్తే కాదనకుండా చేస్తున్న పరిస్థితి చూడడం లేదా? ప్రస్తుతం కాంగ్రెస్ లో సిచ్యువేషన్ ఎలా ఉందంటే చాలా మంది రిలాక్స్ మోడ్ లో కనిపిస్తున్నారు. అందుకే లేటెస్ట్ గా పెట్టిన సీఎల్పీ మీటింగ్ ఒక అలర్ట్ అయితే ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 21 వేల కోట్ల రుణమాఫీ చేసినా.. 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చినా దాన్ని అందిపుచ్చుకోవడం లేదన్న చర్చ అయితే నడుస్తోంది. పైరవీలు, పరేషాన్లు ఎందుకన్న టాక్ కూడా నడుస్తోంది.జనంలో - మిగతా3లో

## దాడి చేసిన వారిపై కఠిన చర్యలు

- రంగరాజన్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్.. కీలక ఆదేశాలు
- చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్
- ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి
- రంగరాజన్‌కు ఫోన్ చేసి పరామర్శించిన ముఖ్యమంత్రి
- దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం



హైదరాబాద్

మొయినాబాద్ మండలం చిలుకూరు శ్రీబాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి నేపథ్యంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. రంగరాజన్‌ను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఫోన్‌లో పరామర్శించారు. ఆ దాడికి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి దాడులను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు రంగరాజన్‌ను ఆయన నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఆ పార్టీ అగ్రనేతలు పరామర్శించారు. ఈ దాడి ఘటనను బీఆర్ఎస్ నేతలు ఖండించారు. - మిగతా3లో



## ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఏ మాత్రం స్థానం లేదు

- ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు తావులేదు'
- చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీ రంగ రాజన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను
- అటువంటి గౌరవప్రదమైన అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి నిందనీయం,బాధాకరం, దురదృష్టకరం
- ఇది కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, సనాతన ధర్మంపై జరిగిన దాడిగా భావించాలి.

ఢిల్లీ

చిలుకూరు బాలాజీ ప్రధానార్చకుడు శ్రీ రంగరాజన్‌పై జరిగిన దాడిని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఖండించారు. 'చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీ రంగ రాజన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. వారు ఉన్నతస్థాయి పదవులను త్యజించి సనాతన ధర్మ పరిరక్షణకు అంకితభావంతో సేవలు అందిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఉన్నతమైన ధార్మిక విలువలను పాటిస్తున్నారు. అటువంటి గౌరవప్రదమైన అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి నిందనీయం,బాధాకరం, దురదృష్టకరం. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దౌర్జన్య చర్యలకు, - మిగతా3లో

## అమెరికా బాటలోనే బ్రిటన్



- అక్రమ వలసదారులకు యూకే కొరడా..
- పార్లమెంటులో కొత్త బిల్లు!
- బ్రిటన్ కూడా అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతోంది
- వ్యాపార సంస్థలపై ఇటీవల కాలంలో నిర్వహించిన రెయిడ్‌లు విజయవంతం అయ్యాయని అక్కడి ప్రభుత్వం తాజాగా వెల్లడి
- వలసలకు అడ్డుకట్ట వేసేలా ఈ చట్టంలో అనేక కఠిన నిబంధనలు



## ప్రపంచంలో అతిపెద్ద ట్రాఫిక్ జామ్

- 300 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు
- ప్రయాగ్ రాజ్ వెళ్లే హైవేపై మొత్తం నిలిచిపోయిన వాహనాలే!
- ముందుకు వెళ్లలేక, వెనక్కి రాలేక రోడ్డుపైనే నిలిచిన జనం
- సంగం రైల్వే స్టేషన్ మూసివేసిన అధికారులు

## మణిపూర్‌లో కొత్త పొత్తు!

- ఇలా రాజీనామా చేశారో లేదో.. మళ్లీ జత కట్టేశారు..!
- ఎన్పీపీ బీజేపీతో జత కట్టడానికి సై అంటోంది.
- మూడు నెలలుగా అక్కడ అధికార బీజేపీకి దూరంగా ఉంటూ వస్తున్న ఎన్పీపీ..
- బీరెన్ సింగ్ రాజీనామాతో మళ్లీ తమ పొత్తును కొనసాగిస్తామంటోంది.
- మణిపూర్‌లో చెలరేగిన హింస అరికట్టడంలో  బీరెన్ సింగ్ విఫలమయ్యారనే ఆరోపణలు



# అమెరికా బాటలోనే బ్రిటన్



**ఇంటర్నెట్ డెస్క్:** అమెరికా బాటలోనే పయనిస్తున్న బ్రిటన్ కూడా అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ వలసదారులను నియమించుకునే వ్యాపార సంస్థలపై ఇటీవల కాలంలో నిర్వహించిన రెయిడ్‌లు విజయవంతం అయ్యాయయని అక్కడి ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వలసల విభాగం అధికారులు ఏకంగా 5 వేల సార్లు రెయిడ్లు నిర్వహించారని పేర్కొంది. అక్రమ వలసదారులకు పని కల్పించే నెయిల్ బార్స్, షాపులు, వేప్ షాపులు, రెస్టారెంట్లు, కార్ వాష్ షాపుల్లో మెరుపు తనిఖీలు నిర్వహించి 4 వేల అరెస్టులు చేసినట్టు పేర్కొంది. కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి కంటే అధికంగా అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్టు పేర్కొంది. ఈ కాలంలో మొత్తం 16 వేల మంది అక్రమ వలసదారులను దేశం నుంచి బహిష్కరించినట్టు కూడా వెల్లడించింది. అక్రమ వలసదారులను సొంత దేశాలకు తరలిస్తున్న వీడియో ఒకటి విడుదల చేద్దామని యూకే ప్రభుత్వం భావిస్తుండగా అప్పుడే విమర్శలు మొదలయ్యాయి మరోవైపు, అక్రమవలసలపై ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరిని య్యూ హెూమ్ ఆఫీస్ మినిస్టర్ ఆంజెలా ఈగల్ సమర్థించుకున్నారు. "నిబంధనలను గౌరవించి అమలు చేసే వ్యవస్థ బ్రిటన్‌లో ఉంది. నిబంధనల అమలు అందరికీ స్పష్టంగా కనిపించడం కూడా ముఖ్యమే. యూకేపై ఆశలతో అక్రమంగా ఇక్కడకు వచ్చే వారి భవితవ్యం ఏమిటో తెలిసేలా సందేశం పంపించాలి" అని ఆమె పేర్కొన్నారు. బ్రిటన్‌లో సులువుగా బతుకుతెరువు లభిస్తుందన్న భావన అక్రమ వలసదారులను యూకేవైపు ఆకర్షిస్తోందని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో, అక్రమ వలసదారులకు ఉపాధి కల్పించే సంస్థలు, వ్యాపారాలను టార్గెట్ చేస్తోంది. గతేడాది ఇంగ్లిష్ ఛానల్ దాటి 38 వేల పైచిలుకు మంది బ్రిటన్‌లో ప్రవేశించారు. ఈ ప్రమాదకర ప్రయాణంలో మరో 70 మంది అసువులు బాసారు. అక్రమ వలసల వెనకున్న క్రిమినల్ గ్యాంగులు ప్రపంచ భద్రతకు ప్రమాదమని బ్రిటన్ ప్రధాని పేర్కొన్నారు. ఈ గ్యాంగులు ఉగ్రవాదులతో సమానమని వ్యాఖ్యానించారు. అక్రమ వలసలకు అడ్డుకట్ట వేసే బిల్లు సోమవారం పార్లమెంటు ముందుకు రానుంది. వలసలకు అడ్డుకట్ట వేసేలా ఈ చట్టంలో అనేక కఠిన నిబంధనలను చేర్చారు. లేబర్ పార్టీకి సభలో ఉన్న మెజారిటీ రీత్యా ఈ బిల్లు సులభంగా పాసవుతుందని అక్కడి విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, మ మానవ హక్కుల సంఘాలు మాత్రం ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఉగ్రవాద చర్యల అడ్డుకట్టు వినియోగించే కఠిన నిబంధనలు ఇతర నేరాలపై ప్రయోగించడం విపరిణామాలకు దారి తీస్తుందని హెచ్చరిస్తున్నాయి.

# ప్రపంచంలో అతిపెద్ద ట్రాఫిక్ జామ్



**లక్నో:** ఉత్తర్ ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న ప్రపంచంలోని అతిపెద్ద అధ్యాత్మిక కార్యక్రమాల్లో ఒకటైన మహా కుంభమేళాకు వెళుతున్నారా? అయితే జాగ్రత్త. కుంభమేళా ముగింపు తేదీ గడువు సమీపిస్తున్న తరుణంలో ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. ఫలితంగా కుంభమేళా జరిగే ప్రయాగ్ రాజ్ వెళ్లే మార్గంలో ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సుమారు 300 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

శనివారం నుంచి లక్షల వాహనాలు ప్రయాగరాజ్ వైపు మళ్లాయి. దీంతో భక్తులు త్రివేణి సంగమ్ (గంగ, యమునా, సరస్వతి నదుల సంగమం) వద్ద పవిత్ర స్నానమాచరించేందుకు సమయానికి చేరుకోలేకపోతున్నారు. రోజుల సమయం పట్టనున్నడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. భక్తుల తాకిడి ఎక్కువ కావడంతో ప్రయాగరాజ్ సంగమ్ రైల్వే స్టేషన్‌ను అధికారులు శుక్రవారం వరకు మూసివేశారు.

హైవేపై భారీ ట్రాఫిక్ జామ్ కారణంగా ముందుకు వెళ్లలేక, వెనక్కి తిరిగి రాలేక జనం అవస్థలు పడుతున్నారు. ఆకలిదప్పులతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి ట్రాఫిక్ కదలడంలేదని, ప్రయాగ్ రాజ్ ఇంకా 300 కిలోమీటర్ల దూరం ఉందని ఓ వాహనదారుడు చెప్పారు. మరోవైపు, భక్తుల రద్దీ కారణంగా సంగం రైల్వే స్టేషన్ ను అధికారులు వచ్చే శుక్రవారం వరకు మూసివేశారు.

యూపీ సర్కారు వైఫల్యం వల్లే కుంభమేళాకు వెళుతున్న భక్తులు అవస్థలు ఎదుర్కొంటున్నారని సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. హైవేపై ట్రాఫిక్ జామ్ వీడియోను షేర్ చేస్తూ... దీనికి సీఎం యోగి అసమర్థతే కారణమని మండిపడ్డారు. ట్రాఫిక్ జామ్ ను క్లియర్ చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుంభమేళా నిర్వహణలో యోగి ప్రభుత్వం విఫలమైందనే దానికి ఈ ట్రాఫిక్ జామే కారణమని అఖిలేశ్ చెప్పుకొచ్చారు. ప్రతిచోట వాహనాల రద్దీ నెలకొనడంతో భక్తులకు ఆహార ధాన్యాలు, కూరగాయలు, ఔషధాలు, పెట్రోల్, డీజిల్ వంటివి అందటంలేదని, ఆహారం, విశ్రాంతి లేక భక్తులు నీరసించిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ తరుణంలో ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆధిత్యనాథ్ సర్కార్‌పై సమాజవాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆకలి,దాహంతో ఇబ్బంది పడుతున్న భక్తులను మనవత్వంతో చూడాలి. సామాన్య భక్తులు మనుషులే కదా? వారికి కనీస సదుపాయాలు కల్పించారా? అని ప్రశ్నలు సంధించారు. అంతకుముందు కుంభమేళా ఏర్పాట్లపై అఖిలేష్ యాదవ్ ట్వీట్ చేశారు. ప్రయాగరాజ్‌లో ట్రాఫిక్ పరిస్థితి గురించి హైలైట్ చేస్తూ.. భక్తుల కోసం అత్యవసర ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రయాగరాజ్ ప్రవేశం సమీపంలో నవాబగంజ్‌లో 30 కిలోమీటర్లు, గౌహనియాలో 16 కిలోమీటర్లు,వారణాసి మార్గంలో 12 నుండి 15 కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్ ఉంది. ట్రాఫిక్ జామ్ వల్ల జనజీవనం స్తంభించింది. అందుకే ఉత్తర ప్రదేశ్‌లో వాహనాలకు టోల్ ఛార్జీల నుంచి విముక్తి కల్పించాలి. తద్వారా ప్రయాణ సమస్యలు, ట్రాఫిక్ జామ్‌ను తగ్గించవచ్చు. సినిమాల్లా వినోదానికి కూడా ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్‌ను వసూలు చేయనప్పుడు, వాహనాలకు టోల్ ఫ్రీ ఎందుకు చేయలేరు? అని పునరుద్ఘాటించారు.

# మణిపూర్‌లో కొత్త పొత్తు!



**ఇంఫాల్:** మణిపూర్ సీఎంగా బీరెన్ సింగ్ ఇలా రాజీనామా చేశారో లేదో.. ఎన్పీపీ బీజేపీతో జత కట్టడానికి సై అంటోంది. మూడు నెలలుగా అక్కడ అధికార బీజేపీకి దూరంగా ఉంటూ వస్తున్న ఎన్పీపీ.. బీరెన్ సింగ్ రాజీనామాతో మళ్లీ తమ పొత్తును కొనసాగిస్తామంటోంది. మణిపూర్‌లో గత కొన్ని నెలలుగా చోటు చేసుకుంటున్న హింసాకాండలో భాగంగా బీజేపీకి దూరంగా ఉంటోంది ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైన ఎన్పీపీ. మణిపూర్‌లో చెలరేగిన హింస అరికట్టడంలో బీరెన్ సింగ్ విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. దాంతోనే బీరెన్ సింగ్‌కు తమ మద్దతును ఉపసంహరించుకుంది ఎన్పీపీ. బీరెన్ నాయకత్వంలో మణిపూర్ అల్లర్లు చెలరేగినట్లు ఎన్పీపీ భావించింది. ఈ నేపథ్యంలో బీరెన్‌కు మద్దతును బహిరంగంగానే ఉపసంహరించుకుంది ఎన్పీపీ. మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లను కట్టడి చేయడంలో విఫలమైనందున బీరెన్ రాజీనామా నిన్న( ఆదివారం) చేయక తప్పలేదు.

ఈరోజు(సోమవారం) బీజేపీతో జత కట్టేందుకు ఎన్పీపీ రెడీ అయ్యింది. తాము ఎన్డీఏలో భాగమేనని,కేవలం బీరెన్ సింగ్ నాయకత్వాన్నే వ్యతిరేకించామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎన్పీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ నూరల్ హసన్ ఓ ప్రకటన విడుదల చేశారు.మణిపూర్‌లో తిరిగి శాంతి నెలకొనడానికి 'బీరెన్ సింగ్ రాజీనామా అనేది ఆహ్వానించదగ్గ పరిణామం. మేము ఎప్పుడూ ఎన్డీఏలో భాగమే. బీజేపీతో కలిసి పనిచేస్తాం. మళ్లీమణిపూర్‌ను గాడిలో పెడతాం' అని అన్నారు. మణిపూర్ బీజేపీ ఎమ్మెల్యే వై కేమచంద్ర సింగ్ మాట్లాడుతూ.. సీఎం ఎవరు అనే దానిపై హైకమాండ్ "నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు. పార్టీ సభ్యులంతా తప్పకుండా బీజేపీ హైకమాండ్ నిర్ణయాన్ని గౌరవిస్తామని తెలిపారు. ప్రధానంగా మణిపూర్‌లో రెండు తెగల మధ్య చోటు చేసుకున్న వైరం కాస్తా పెద్దదై అల్లర్లు చెలరేగాయన్నారు. మొయితీ తెగ, కుకీ తెగల మధ్య వైరం రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసిందన్నారు.

**కుకీలు ఉగ్రవాదులంటూ..**

2022లొ మణిపూర్‌లో జరిగిన ఎన్నికల్లో సీఎంగా బీరెన్ సింగ్‌నే బీజేపీ అధిష్టానం తిరిగి నియమించిన సంగతి తెలిసిందే. అయితే 2023 మే నెలలో ఘర్షణలు రాజుకున్నప్పుడు బీరెన్ సింగ్ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. రెండు ప్రధాన తెగలు మొయితీ%-%కుకీలు ఘర్షణ పడుతున్నారన్న సంగతిని గుర్తించటానికే నిరాకరించారు. 'ఇదంతా కుకీ ఉగ్రవాదులకూ, భద్రతా దళాలకూ సాగు తున్న ఘర్షణ' అంటూ భాష్యం చెప్పారు. మొయితీకి చెందిన నేతగా కుకీల తీరుపై ఎలాంటి అభి ప్రాయాలైనా, అభ్యంతరాలైనా ఆయనకు ఉండొచ్చు.

కానీ సీఎం హెూదాలో అలా మాట్లాడరాదన్న సంగతిని బీరేన్ గ్రహించలేకపోయారు. ఆ వెంటనే రక్షణ దళాల చీఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ ముఖ్యమంత్రి ప్రకటనను తోసిపుచ్చారు. అవి స్పష్టంగా తెగల ఘర్షణలేనని చెప్పారు. మణిపూర్ హింసకు ఇంతవరకూ 260 మంది బలి కాగా, 60,000 మంది ఇప్పటికీ రక్షణ శిబిరాల్లో తలదాచుకుం టున్నారు. రాష్ట్రం రెండు తెగలమధ్యా చీలిపోయింది. ఒకరి ప్రాంతాల్లోకి మరొకరు వెళ్లే పరిస్థితి లేదు. ఇరవై నెలల నుంచి మహెూగ్రంగా మండుతున్న మణిపూర్‌లో ఇంతవరకూ జరిగిన హింసాకాండకు క్షమాపణ కోరుతున్నానని నూతన సంవత్సర ఆగమనవేళ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ ప్రకటించారు. అయినా అల్లర్లు అనేవి ఓ కొలిక్కి రాకపోవడంతో పాటు ఎన్పీపీ కూడా పట్టుబట్టుకుని కూర్చోని ఉండటంతో బీరెన్ రాజీనామా చేయకతప్పలేదు.

## యమునా శాపం తగిలింది.. అతిషితో ఎల్జీ



**న్యూఢిల్లీ:** ఎన్నికల్లో గెలిచినప్పుడు ఎవరూ కారణాలు వెతుక్కోరు. ఓటమి పాలైనప్పుడు మాత్రం అనేక కారణాలు తెరపైకి వస్తాయి. పదేళ్లకు పైగా అప్రతిహతంగా హస్తినను పాలించిన ఆమ్ ఆద్మీ పార్టీ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయింది. 'యమునా' నది శాపం వల్లే 'ఆప్' ఓటమి పాలైనట్టు ఢిల్లీ మాజీ సీఎం అతిషితో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అన్నట్టు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత సీఎం అతిషి తన రాజీనామాను సమర్పించేందుకు ఎల్జీని కలిశారు. ఈ సమయంలో ఎల్జీ అతిషితో మాట్లాడుతూ, యమునా నదిని శుభ్రపరచే ప్రాజెక్టును నిలిపివేయమని కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన తర్వాత ఇద్దరం కలిశామని, అప్పుడు యమునా శాపం గురించి ఆయనను హెచ్చరించారని, తన మాటను పెడచెవిన పెట్టారని అతిషితో సక్సేనా చెప్పినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. యమునా నది శాపం గురించి కేజ్రీవాల్‌ను సక్సేనా హెచ్చరించినట్టు చెబుతున్న విషయం రెండేళ్ల క్రితం నాటిది. యమునా నది పునరుజ్జీవనానికి ఎల్జీ పర్యవేక్షణలో ఉన్నత స్థాయి కమిటీని 2023 జనవరిలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. ఇందుకు తొలుత ఆప్ ప్రభుత్వం సహకరించింది. యమునా నది ఆక్రమణల తొలగించడం,11 కిలోమీటర్ల మేర శుభ్రం చేయడ జరిగింది. అయితే ఆ తర్వాత క్రమంలో ట్రిబ్యునల్ ఆదేశాలను సుప్రీంకోర్టులో ఆప్ ప్రభుత్వం సవాలు చేసింది. దీంతో ట్రిబ్యునల్ ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. ప్రస్తుతం రెండేళ్లుగా ఆ స్టే కొనసాగుతోంది. ఎల్జీ పర్యవేక్షణలో పనులు జరిగితే తమ ప్రభుత్వానికి క్రెడిట్ రాదనే అభిప్రాయంతోనే ఆప్ సర్కార్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిందనే అపప్రదను మూటకట్టుకుంది. సుప్రీంకోర్టు రూలింగ్ తర్వాత ఒక సందర్భంలో కేజ్రీవాల్ కలిసినప్పుడు యమునా నది శాపం పెడుతుందని ఆయనను ఎల్జీ హెచ్చిరించినట్టు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి దశలో యమునా నదీ జలాల అంశం కూడా తెరపైకి వచ్చింది. 'యమున'లో విషం కలుస్తోందంటూ హర్యానా ప్రభుత్వాన్ని కేజ్రీవాల్ తప్పుపట్టడం, ఇది పెద్ద వివాదానికి దారితీయడం, ఆయన వ్యాఖ్యలపై హర్యానా ప్రభుత్వం కోర్టుకు వెళ్లడం జరిగింది. యమునా జలాల శుద్ధీకరణకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయామని కేజ్రీవాల్ చివరకు ఒప్పుకుంటూనే, మరోసారి అధికారమిస్తే మాట నిలుపుకొంటామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ...అప్పటికే యమునా జలాల విషయంలో జరిగిన డ్యామేజీ 'ఆప్'ను ఎన్నికల ఫలితాల్లో గట్టిగా దెబ్బతీసిందని విశ్లేషకులు చెబుతున్నారు.

## ఇది సమాజం.. తలదించుకునే పనులు చేయకండి: సీఎం ఫడ్నవీస్ వార్నింగ్



**ముంబై :** భారత్‌లో ప్రముఖ యూట్యూబర్, బీర్ బైసెప్స్‌గా పాపులర్ అయిన కంటెంట్ క్రియేటర్ రణవీర్ అలహాబాదియాకు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ హెచ్చరికలు జారీ చేశారు. ఏమైనా మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. ఇది సమాజం.. తలదించుకునేలా వ్యవహరించకండి అని సీఎం ఫడ్నవీస్ హెచ్చరించారు. ఇంతకి ఏం జరిగిందంటే? ఇండియాస్ గాట్ టాలెంట్‌లో యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా నోరు జారారు. దీంతో అలహాబాదియాపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇండియాస్ గాట్ టాలెంట్‌లో రణ్‌వీర్ అలహాబాదియా ఓ కంటెస్ట్‌తో రాయలేని భాషలో ఓ జోకు వేశాడు. ఆ జోక్‌తో అలహాబాదియాతో సహా పక్కనే ఉన్న గెస్ట్‌లు, న్యాయనిర్ణేతలు సైతం పగలబడి నవ్వారు. ఆ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ కామెంట్స్ చెలరేగింది. పలువురు న్యాయవాదులు సైతం అలహాబాదియాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలహాబాదియా చేసిన కామెంట్స్‌పై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు.' అలహాబాదియా చేసిన కామెంట్స్ గురించి నాకు సమాచారం అందింది. అయితే నేను ఆ వీడియోను చూడలేదు. చాలా అసభ్యకరంగా మాట్లాడారని, అలా మాట్లాడటం తప్పే అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికీ మాట్లాడే స్వేచ్ఛ ఉంటుంది. కానీ మనం ఇతరుల స్వేచ్ఛను హరించకూడదు. ప్రతి ఒక్కరికీ పరిమితులు ఉంటాయి. ఎవరైనా వాటిని దాటితే చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది' అని స్పష్టం చేశారు.

**అభ్యంతరకర వ్యాఖ్యలు.. యూట్యూబర్ క్షమాపణలు**

ఓ షోలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా క్షమాపణలు తెలిపాడు. నెట్టింట పెద్దఎత్తున విమర్శలు రావడంతోపాటు ముంబయిలో పోలీసు కేసు నమోదు చేశారు. హద్దులు దాటినవారిపై చర్యలు తప్పవని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ హెచ్చరించిన క్రమంలో రణ్‌వీర్ అలహాబాదియా క్షమాపణలకు చెప్పక తప్పలేదు.

## కౌంటర్ రైలు టిక్కెట్ల కంటే ఆన్‌లైన్ టిక్కెట్స్ ఎందుకు ఎక్కువ రేటు.. మంత్రి క్లారిటీ



దేశంలో రైల్వే టికెట్ బుకింగ్ ప్రక్రియ గత కొన్ని సంవత్సరాలుగా పూర్తిగా మారిపోయిందని చెప్పవచ్చు. గతంలో ప్రయాణికులు టికెట్లను కౌంటర్ వద్ద పోటీపడి నిలబడి, కొనుగోలు చేసేవారు. కానీ ప్రస్తుతం మాత్రం డిజిటల్ వ్యవస్థ పెరగడంతో ఆన్‌లైన్ టిక్కెట్ బుకింగ్ ప్రక్రియ పూర్తిగా మారిపోయింది. అయితే ఈ కొత్త ఆన్‌లైన్ సౌకర్యం ద్వారా కౌంటర్ టిక్కెట్లతో పోల్చితే కొంచెం ఖరీదైనవిగా మారాయని, అనేక మంది ప్రయాణికులు అనుకుంటున్నారు.

**ఎందుకు ఖరీదైనవి**

కౌంటర్ ద్వారా టికెట్ తీసుకున్న ప్రయాణికులు, ఆన్‌లైన్ టిక్కెట్ల ఎక్కువ ధరలను చూసి ఆశ్చర్యపోతున్నారు. ఈ విషయాన్ని ఇటీవల సంజయ్ రౌత్ (శివసేన) రాజ్యసభలో ప్రస్తావించారు. ఆయన ఆన్‌లైన్ టిక్కెట్లు, కౌంటర్ టిక్కెట్ల కంటే ఎక్కువ ధరలు ఎందుకు ఉంటున్నాయని ప్రశ్నించారు. దీనిపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందించారు. ఆన్‌లైన్ టిక్కెట్లు (ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్) ద్వారా మాత్రమే బుక్ చేయవచ్చు. ఇది ఒక అధికారిక వెబ్‌సైట్, యాప్. ఇది టికెట్ బుకింగ్ ప్రక్రియను సులభతరం చేస్తుంది. కానీ ఈ సౌకర్యాన్ని అందించడానికి చాలా ఖర్చులు చేస్తుంది. సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్, వెబ్‌సైట్ నిర్వహణ, సర్వర్ విస్తరణ, సెక్యూరిటీ మెజర్లు ఇలా ఎన్నో ఖర్చులు ఉంటాయి.

# నువు మళ్లీ గెలిస్తే రాజకీయాలు వదిలేస్తా

-మొదటిపేజీ తరువాయి

మళ్లీ గెలవడు. రేవంత్ రెడ్డి దమ్ముంటే రాజీనామాచేసి కొడంగల్‌లో పోటీ చేసి గెలువు.ఇక్కడ మా పార్టీ అభ్యర్థికి 50 వేల మెజార్టీ కంటే ఒక్క ఓటు తక్కువ వచ్చినా నేను రాజకీయ సన్యాసం చేస్తా'అని కేటీఆర్ సవాల్ చేశారు.రైతుదీక్షలో కేటీఆర్ కామెంట్స్..

### ప్రభుత్వం బాకీ..

మా హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాలకు రైతుబంధు పథకానికి అందించామన్నారు. ఇది రైతుల సంక్షేమానికి మా ప్రభుత్వం చేసిన కృషి అని తెలిపారు. కానీ ప్రస్తుతం రైతులకు ఈ ప్రభుత్వం ఒక్కొక్కరికి 17,500 రూపాయలు బాకీ ఉందని, ఈ మొత్తాన్ని త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడి కంది రైతుల ధాన్యం కొనుగోలు చేయలేకపోవడం, బాధాకరమని ఆయన అన్నారు.

### రుణమాఫీ గురించి

ఏ ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ స్పష్టం



చేశారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి రాజకీయాలపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడ రైతులకు, పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేము రక్షణగా ఉంటామని కేటీఆర్ అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమీషన్ల కోసమే అని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

### రాజకీయ సన్యాసం

కోస్గి మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో కూడా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ ప్రజలు ఉప ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రేవంత్ రెడ్డిని ఉప ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50,000 ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ చెప్పారు. కొడంగల్ ప్రజలు రేవంత్ రెడ్డిని ఎప్పుడు బొంద పెడదామా అని ఎదురుచూస్తున్నారని, ఆయనపై ప్రజల ఆగ్రహం అంతగా పెరిగిందని వ్యాఖ్యానించారు.

### కురుక్షేత్ర యుద్ధం

రేవంత్ రెడ్డి వ్యక్తిత్వం గురించి మాట్లాడుతూ, "రేషం లేని వ్యక్తి కాబట్టి, ఆయన తుడిచేసుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రాన్ని "దుర్యోధనుడు"గా అభివర్ణిస్తూ, కొడంగల్‌లో కురుక్షేత్ర యుద్ధం జరుగుతున్నట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి 14 నెలల పాలనలో ఎనుముల అన్నదమ్ములు, అల్లుడు, అదానీ కోసం మాత్రమే పని చేస్తున్నారని ఆరోపించారు. లగచర్ల పచ్చని పంట భూములపై పలువురు చేసిన వ్యాఖ్యలపై 40 మంది రైతులను జైలుకు పంపడం వంటి అంశాలను ప్రస్తావించారు. కొడంగల్ రేవంత్ అయ్య, తాత జాగీరు కాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# 'ప్రజాస్వామ్యంలోభౌతిక దాడులకు ఏ మాత్రం స్థానం లేదు'

-మొదటిపేజీ తరువాయి

బెదిరింపులకు, భౌతిక దాడులకు ఏ మాత్రం స్థానం లేదు. ఇది కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, సనాతన ధర్మంపై జరిగిన దాడిగా భావించాలి. చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ మీద దాడి ఘటనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. అర్చకుడిపై దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. రంగరాజన్ ఉన్నతస్థాయి పదవులను త్యజించి సనాతన ధర్మ పరిరక్షణకు అంకితభావంతో సేవలు అందిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఉన్నతమైన ధార్మిక విలువలను పాటిస్తున్నారని, అటువంటి గౌరవప్రదమైన అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి నిందనీయం, బాధాకరం, దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దౌర్జన్య చర్యలకు, బెదిరింపులకు, భౌతిక దాడులకు ఏ మాత్రం స్థానం లేదని ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, సనాతన ధర్మంపై జరిగిన దాడిగా భావించాలని ఆయన అన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా యువతకు, విద్యార్థులకు ఆధ్యాత్మిక దిశానిర్దేశం చేస్తున్న రంగరాజన్ దేవాలయాలను, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే విషయంలో, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడే



విషయంలో ముందువరసలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ దాడిని సమాజంలోని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని సోషల్ మీడియా పోస్టులో రాసుకొచ్చారు. సంబంధిత అధికార యంత్రాంగం ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ రంగరాజన్‌కు అన్నిరకాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఎలాంటి లాభాపేక్ష లేకుండా.. యువతకు, విద్యార్థులకు ఆధ్యాత్మిక దిశానిర్దేశం చేస్తున్న శ్రీ రంగరాజన్.. దేవాలయాలను, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే విషయంలో, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడే విషయంలో ముందువరసలో ఉన్నారు. దీన్ని సమాజంలోని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలి. సంబంధిత అధికార యంత్రాంగం ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని డిమాండ్ చేస్తున్నాను. బీజేపీ శ్రీ రంగరాజన్ గారికి అన్నిరకాలుగా అండగా నిలబడుతుంది మనవిచేస్తున్నాను' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.


దాడి ఇలా..

సీఐ పవన్‌కుమార్ కథనం ప్రకారం శుక్రవారం రంగరాజన్ ఇంటికి కొందరు వ్యక్తులు వచ్చారు. రామరాజ్య స్థాపన కోసం తమతో కలిసి పని చేయాలని, సైన్యాన్ని తయారు చేయాలని కోరారు. ఉగాది వరకు సమయం ఇస్తున్నామని, సహకరించకుంటే నిన్ను ఎవరూ కాపాడలేరని హెచ్చరించారు. రంగరాజన్ అంగీకరించకపోవడంతో వాగ్వాదం జరిగింది. దీంతో నిందితులు రంగరాజన్‌పై దాడికి పాల్పడ్డారు. సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా కేసు దర్యాప్తు జరిపామని, ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డిని ఆదివారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించామని వెల్లడించారు.

# హస్తంలో కిరికిరి?

-మొదటిపేజీ తరువాయి

ఉండకుండా.. చేసింది గొప్పగా ప్రచారం చేసుకోకుండా తిప్పలెందుకన్న టాక్ కూడా వచ్చింది. పార్టీ లీడర్ షిప్ లైన్ లో పని చేయాల్సిన బాధ్యత లేదా? పార్టీ ఫస్ట్ పర్సన్ సెకండ్ అని పీసీసీ చీఫ్ ఎందుకు అనాల్సి వస్తోందన్నది హస్తం పార్టీలో ఇప్పుడు అందరూ ఆలోచించుకోవాల్సిన టైమ్. నాకేమిస్తారు.. నాకేం కావాలి.. బదులు పార్టీకి ఏం కావాలి.. జనంలో ఇంకా బలం పెంచుకోవడం ఎలా అన్న యాంగిల్ లో ఆలోచిస్తే పదవులు వాటంతట అవే వస్తాయన్న చిన్న లాజిక్ మిస్ అయితే ఎలా? అందుకే ఇంట్రాస్పెక్షన్ చేసుకోవాల్సిన టైం వచ్చేసిందన్నది ఇప్పుడు వస్తున్న మాట. సమస్య ఉంది.. పరిష్కారం కావాలి.. అంత మాత్రానికే సీక్రెట్ మీటింగ్స్ డిన్నర్ మీటింగ్స్ ఎందుకన్నది పార్టీ మాట.తెలివితో పాటు నిజాయితీ, నమ్మకం కూడా ముఖ్యమే.. లోపల ఒకలా.. బయట ఒకలా ఉంటే కుదురుతుందా? తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ వైపు ఎడ్జ్ పెరిగినా.. రేవంత్ రెడ్డి దూకుడుతో అంతా కాంగ్రెస్ వైపు టర్న్ అయింది. అప్పుడున్న టీమ్ వర్క్ అధికారంలో ఉన్నప్పుడు కూడా కంటిన్యూ అయితే ఇంకా బలం పుంజుకుంటారని తెలియదా..? ఇది పోటీ యుగం. కళ్లు మూసి తెరిచేలోపు చాలా జరిగిపోతుంటాయి. సహజంగానే అధికారంలో ఉన్న వారిపై అన్ని వైపుల నుంచి ఫోకస్ ఉంటుంది. విమర్శలు వచ్చి పడుతూనే ఉంటాయి. వాటిని ఎదుర్కోకుండా.. విమర్శలు పెరిగేలా వాతావరణం సృష్టిస్తే నష్టం జరిగేదెవరికన్నది చర్చకు పెట్టిన మ్యాటర్.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తూనే ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ఫోకస్ పెట్టింది. మహిళలకు ఫ్రీ బస్సు వచ్చింది. 200 యూనిట్ల దాకా ఫ్రీ కరెంట్ వస్తోంది. 500 రూపాయలకే సిలిండర్లు ఇస్తున్నారు. తాలు తప్ప తేమ ఇలా కొర్రీలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి రైతుల అకౌంట్లలో వేశారు. గత పదేళ్లతో పోలిస్తే వచ్చిన మార్పు ఇది కాదా.. రోజుల తరబడి కల్లాల్లో ధాన్యం అమ్మేందుకు ఎదురు చూసిన ఇదే రైతులు త్వరత్వరగా ఇప్పుడు అమ్మేయలేదా.. అంతెందుకు సన్నాలు పండించిన వాళ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా?25 లక్షల రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ జరిగింది వాస్తవం కాదా? అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 31 వేల మందికి ఉద్యోగ నియామకపత్రాలు ఇవ్వడం, ఏడాది తిరగక ముందే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఇవే కాదు.. గత పదేళ్లు తొక్కిపెట్టిన రేషన్ కార్డులకు మోక్షం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే కదా. రైతు భరోసా ఎకరానికి 6 వేలు వరుసగా అందుతున్నాయి. ఇందిరమ్మ



ఇండ్ల పథకం షురువైంది. ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు పెరిగింది. ఇంత జరుగుతున్నా.. ఇంత చేసినా చెప్పుకోవడంలో వెనుకబడుతున్నది ఎవరు? ఈ పథకాలన్నీ అర్హులకు ఇప్పించుకోవడం ఎమ్మెల్యేల బాధ్యత కాదా? అక్రమార్కులు చెరబట్టిన చెరువులకు హైడ్రాతో విముక్తి కల్పిస్తున్నారు. జనంతో పాటు పర్యావరణం కూడా ముఖ్యమే కదా. మంచిని జనం ఆహ్వానిస్తారు. దాన్నే చెప్పుకోవడం ముఖ్యం.

ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేసి పంపడం, అలాగే కులగణన చేసి బీసీలకు మేలు చేయాలన్న ఆలోచనతో దాన్ని పట్టాలెక్కించడాన్ని ఆహ్వానించాల్సిన బాధ్యత కాంగ్రెస్ సభ్యులదే. మరి జనానికి వాటిని వివరించడం కష్టమవుతోందా.. ఓవైపు లక్ష మంది ఎన్యుమరేటర్లను పెట్టి.. వారిలో ఒక్కొక్కరికి 150 ఇండ్లు ఇచ్చి 60 రోజుల్లో పకడ్బందీగా సర్వే చేయిస్తే దాన్ని రాంగ్ డైవర్షన్ లో తీసుకెళ్లడం కరెక్టేనా? అసలు ఇన్నాళ్లు బీసీలకు మేలు జరగాలన్న ఆలోచనే జరగలేదు. కనీసం ఇప్పుడైనా ఓ ముందడుగు పడిందని గుర్తించలేకపోతున్నారెందుకు? అది కూడా లేకపోతే ఏదీ రాదు అన్నది గ్రహించలేకపోతున్నారా.. విపక్షాల లైన్ లో కాంగ్రెస్ చేసిన గొప్పపనిని తక్కువ చేసి చూపించుకుంటే నష్టపోయేది ఎవరు? ఆలోచించుకోవాలి.

మరో ముఖ్యమైన సమస్య. మంత్రులు, ఎమ్మెల్యేలకు గ్యాప్ ఎందుకు వస్తోంది.. ఎమ్మెల్యేలు కార్యకర్తలకు మధ్య గ్యాప్ ఇలాగే ఉంటే కష్టం కాదా.. అన్నది ఇంకో పాయింట్. ఇదే విషయంపై మున్షి ఘాటుగా వార్నింగ్ ఇచ్చారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. విపక్షంలో ఉన్నప్పుడే కార్యకర్తలను గుర్తు పెట్టుకోవడం కాదు.. అధికారంలో ఉన్నప్పుడు కూడా వారి సాదకబాధకాలు వినాలన్న పాయింట్ తెరపైకి వస్తోంది. ఇవన్నీ వదిలేసి పైరవీలు, పదవులు అంటూ తిరిగితే ఐదేళ్ల తర్వాత ఏం జరుగుతుందో గ్రహించలేరా? అన్నది సమీక్షించుకోవాల్సిన టైమ్ వచ్చేసింది.గ్రామీణ రోడ్లన్నీ బాగు చేస్తున్నారు. ఆపకుండా నిధులు ఇస్తున్నారు. ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు దగ్గరుండి నియోజకవర్గం బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యతను గుర్తు చేస్తోంది నాయకత్వం. గతంలో ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుకే ప్రయారిటీ ఇచ్చి మిగితా ప్రాజెక్టులను అడ్డంగా బుక్ చేశారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ వచ్చాక అన్ని ప్రాంతాలకూ బెనిఫిట్ జరగాలన్న ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్న నీటి పారుదల ప్రాజెక్టులకు ప్రయారిటీ ఇస్తున్నారు. ఇవన్నీ చెప్పుకోకపోతే ఎలా.. దగ్గరుండి చూసుకోకపోతే ఎలా.. అన్నది చర్చకు వస్తోంది.

## దాడి చేసిన వారిపై కఠిన చర్యలు

-మొదటిపేజీ తరువాయి

అర్చకుడు రంగరాజన్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. రంగరాజన్... నమస్తే సర్, నమస్తే అనగానే... ముఖ్యమంత్రి "నమస్తే అయ్యగారూ" అని పలకరించారు. ఇలాంటి ఘటన జరిగినప్పుడు చెప్పాల్సింది కదా అని ముఖ్యమంత్రి అడగగా... మీరు ఉన్నారు, పోలీసు వ్యవస్థ బాగా పనిచేస్తోందని రంగరాజన్ అన్నారు. పోలీసులు బాగా స్పందించారని కితాబునిచ్చారు.

మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యేకు కూడా సూచన చేశానన్నారు. ఒకసారి వీలు చూసుకొని చిలుకూరు బాలాజీ ఆలయానికి వస్తానని ముఖ్యమంత్రి చెప్పారు. జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా సహకారం అవసరమైతే తమకు చెప్పాలని ఆయన అన్నారు. రాజేంద్రనగర్ డీసీపీ మాట్లాడుతూ..

మరోవైపు.. చిలుకూరు శ్రీబాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడికి సంబంధించిన అంశాలను రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో వివరించారు. ప్రధాన నిందితుడు కొవ్వూరి వీర రాఘవరెడ్డిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు, తన సంస్థలో హిందువులను చేర్పించాలంటూ రంగరాజన్‌పై రామరాజ్యం సంస్థ దాడి చేసిందని తెలిపారు. అయితే 2022లో రామరాజ్యం పేరుతో సోషల్ మీడియాలో సంస్థను కొవ్వూరి వీర రాఘవ రెడ్డి ప్రారంభించారని చెప్పారు. ఆ క్రమంలో సోషల్ మీడియాలో భగవద్గీత శ్లోకాలతో పాటు హిందువులు.. ఈ సంస్థలో చేరే విధంగా వీడియోలు పోస్ట్ చేశాడన్నారు. ఈ సంస్థలో రిజిస్ట్రేషన్ చేసుకుంటే రూ. 20 వేలు జీతం ఇచ్చే విధంగా ప్రకటనలు చేశాడని తెలిపారు. ఈ నేపథ్యంలో రాఘవ రెడ్డి మాటలు నమ్మి దాదాపు 25 మంది ఈ రామరాజ్యం ఆర్మీలో చేరారన్నారు. ఈ జనవరి 24వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని తణుకు పట్టణంలో వీళ్ళంతా సమావేశమయ్యారని వివరించారు. ఇక గుంటూరు జిల్లా కోటప్పకొండలో తల రూ. 2 వేలు చెల్లించి యూనిఫామ్ కుట్టించుకున్నారని తెలిపారు. అయితే ఫిబ్రవరి 7వ తేదీ ఉదయం వీరంతా చిలుకూరుకు మూడు వాహనాల్లో వెళ్లి.. రంగరాజన్‌పై దాడి చేశారన్నారు. అయితే వీరంతా ఈ దాడికి పాల్పడే ముందు యాప్రాల్‌లో కలిసి ఫోటోలు దిగారన్నారు. నల్లని దుస్తులు ధరించిన 20 నుంచి 25 మంది రంగరాజన్ నివాసానికి మూడు వాహనాల్లో వచ్చారని చెప్పారు. ఆర్థికంగా సపోర్ట్ చేయడంతోపాటు "రామరాజ్యం ఆర్మీ"లో వ్యక్తులను రిక్రూట్ చేయాలంటూ రంగరాజన్‌ను వారు డిమాండ్ చేశారన్నారు. అందుకు ఆయన అంగీకరించ లేదన్నారు. దీంతో ఆయనపై దాడి చేశారని.. దీంతో ఫిబ్రవరి 8వ తేదీన తమకు ఫిర్యాదు అందిందని తెలిపారు. అయితే అదే రోజు.. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వీర రాఘవరెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. అలాగే ఈ రోజు.. ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలకు చెందిన ఇద్దరు మహిళలతోపాటు ఐదుగురిని అరెస్టు చేసామని వివరించారు. చిలుకూరు శ్రీబాలాజీ దేవాలయం తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందింది. ఈ దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొనేందుకు దేశ విదేశాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారు. అలాంటి దేవాలయంలో రంగరాజన ప్రధాన అర్చకుడిగా ఉన్నారు. ఆయన తండ్రి సౌందర్ రాజన్ సైతం ఇదే దేవాలయంలో అర్చకునికా విధులు నిర్వహించారు. ఇక ఈ దేవాలయం ప్రధాన అర్చకుడి రంగరాజన్ పై దాడి ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన విషయం విధితమే.

## బరిలో ఉంటామన్న కడియం శ్రీహరి

**వరంగల్ :** పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కోర్టు తీర్పు ఎలా వచ్చినప్పటికీ శిరసా వహిస్తానని కడియం శ్రీహరి పేర్కొన్నారు.కొద్దిరోజులుగా తమ పార్టీ నుంచి కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలని భారత రాష్ట్ర సమితి హైకోర్టు, సుప్రీంకోర్టు మెట్లు ఎక్కుతోంది. కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయని.. ఆ ఎమ్మెల్యేలపై వేటు పడుతుందని చెబుతోంది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహ అధ్యక్షుడు కేటీఆర్ పట్టుదలని విక్రమార్కుడి లాగా న్యాయస్థానాలలో పోరాటాలు చేస్తున్నారు.కానీ అదే తన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు.. తన తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. 36 మంది ఎమ్మెల్యేలను భారత రాష్ట్ర సమితిలోకి రెండు పర్యాయాలు ఎందుకు ఆహ్వానించారో మాత్రం కేటీఆర్ చెప్పడు. పైగా దానిని ప్రజాస్వామ్య విజయంగా చెబుతుంటాడు. 36 మంది ఎమ్మెల్యేలను తన పార్టీలోకి చేర్చుకోవడానికి నాడు భారత రాష్ట్ర సమితి అధినేత కేసిఆర్ రాజకీయ పునరేకీకరణగా అభివర్ణించారు. అంతేకాదు అది రాజకీయాలలో గుణాత్మకమైన మార్పుకు నాంది పలికిందని జబ్బలు చేర్చుకున్నారు. పైగా ఎమ్మెల్యేలను ఆయా పార్టీలు కాపాడుకోవాలని.. మా విధానాలు నచ్చి వారు మా పార్టీలో చేరితే మేము ఎందుకు వద్దంటామని కెసిఆర్ సుభాషితాలు చెప్పారు. కానీ ఇప్పుడు మాత్రం ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతున్నారు. భారీగా డబ్బు ఖర్చుపెట్టి కోర్టులలో కేసులు వేసి.. ప్రజాస్వామ్య సూత్రాల గురించి వల్లిస్తున్నారు. అదేంటో అధికారం కోల్పోయిన తర్వాత భారత రాష్ట్ర సమితి పూర్తిగా ప్రజాస్వామ్య ధోరణిలో వెళుంది. అదే అధికారంలో ఉన్నప్పుడు ఎలా వ్యవహరించిందో ఆ పార్టీ పెద్దలు మర్చిపోయారు కాబోలు. ఇటీవల కేటీఆర్ ఢిల్లీ వెళ్ళినప్పుడు.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటువేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశం పెట్టి మరీ విమర్శలు చేశారు..పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కోర్టు తీర్పు ఎలా వచ్చినప్పటికీ శిరసా వహిస్తానని కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఉప ఎన్నికలు వచ్చిన ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. పారిపోయే పరిస్థితి అసలే లేదని తేల్చి చెప్పారు. ఫిరాయింపులపై మాట్లాడే అవకాశం భారత రాష్ట్ర సమితి పార్టీకి ఎక్కడిదని ఆయన అన్నారు.. గడచిన పది సంవత్సరాలలో 36 మంది ఎమ్మెల్యేలను భారత రాష్ట్ర సమితి లోకి చేర్చుకొని.. మంత్రులను చేసిన ఘనత ఎవరిదని ప్రశ్నించారు.." ప్రజాస్వామ్య విలువల గురించి భారత రాష్ట్ర సమితి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంటుంది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో కోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికీ భయపడేది లేదు. నేను ప్రజల మనిషిని. ప్రజల్లో ఉన్న మనిషిని. ఎన్నికలను కచ్చితంగా ఎదుర్కొంటాను. కచ్చితంగా ప్రజల మెప్పు మరోసారి పొందుతాను. అందులో అనుమానం లేదు. నేను ప్రజలలో నుంచి వచ్చిన నాయకుడిని. రబ్బర్ స్టాంప్ నాయకుడిని కాదు.. నాకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. ఎన్నో పదవులు అనుభవించాను. అన్నింటికీ న్యాయం చేశాను. ఇప్పుడు కూడా నన్ను ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేస్తూనే ఉన్నాను. ఇలాంటి ప్రతి ఘటనలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంటానని" కడియం శ్రీహరి వ్యాఖ్యానించారు.. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు భారత రాష్ట్రపతి వరంగల్ పార్లమెంటు స్థానాన్ని కేటాయించింది. అయితే దానిని తప్పుపడుతూ కడియం కావ్య.. తాను భారత రాష్ట్ర సమితి నుంచి పోటీ చేయలేనని.. ఆ పార్టీలో ఉండలేనని.. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పార్టీలో తాను కొనసాగలేనని కేసీఆర్ కు లేఖ రాసింది. అంతేకాదు వరంగల్ పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి విజయం సాధించింది..

## కొత్త రేషన్ కార్డులపై గందరగోళం..

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి ముందుకు వచ్చింది. ఈమేరకు అర్హులను గుర్తించేందుకు గ్రామ/వార్డు సభలు నిర్వహించింది. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీకి అనుమతి ఇచ్చింది. ఇప్పటికే మండలానికి ఒక గ్రామంలో ఎంపిక చేసిన అర్హులకు కార్డులు జారీ చేశారు. మిగతావారు మీ సేవ కేంద్రాల్లో దరకాస్తు చేసుకోవచ్చని ఆప్షన్ ఇచ్చింది. అయితే దీనిపై గందరగోళం నెలకొంది. అర్హులైన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మీసేవ డైరెక్టర్ సివిల్ సప్లయ్ అధికారులకు లేఖ రాశారు. 24 గంటలు గడవక ముందే తన నిర్ణయం మార్చుకుంది. ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ సమయంలో లిఖిత పూర్వకం దరఖాస్తులు పరిశీలనకే ప్రస్తుతం పరిమితం కావాలని నిర్ణయించింది. దీంతో మీసేవ కేంద్రాలకు పరుగులు పెట్టిన ప్రజలు అయోమయానికి గురయ్యారు. ఉదయం సైట్ ఓపెన్ అయి.. ఆ వెంటనే క్లోజ్ కావడంతో గందరగోలం నెలకొందికాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన, ప్రజావాణి, ఇటీవల నిర్వహించిన గ్రామసభల్లో అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది.

## సంపాదకీయం

# నిర్బంధ తరలింపు దేశానికి మచ్చ!

దక్షిణాఫ్రికా నుంచి మహాత్మా గాంధీ భారత్‌కు 1915లో తిరిగి వచ్చిన సందర్భంగా నిర్వహిస్తుండే 'ప్రవాసీ భారతీయ దివస్' కార్యక్రమంలో ప్రధానులు విదేశాల్లోని భారత సంతతి వ్యక్తులు (పిఐఒలు), ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు)ను ఉద్దేశించి చేసిన ప్రసంగాల్లో వారిని భారతమాత రాయబారులని అభివర్ణించారు. వారు భారత సంస్కృతికి, నాగరికతకు ప్రాతినిధ్యం వహిస్తుంటారు. విదేశాల్లోని భారతీయులు 'భారత దేశ దూతలు' అని ప్రధాని నరేంద్ర మోడీ క్రితం నెల భువనేశ్వర్‌లో ప్రవాసీ భారతీయుల సమావేశంలో చెప్పారు. యునైటెడ్ స్టేట్స్ (యుఎస్)లో అక్రమంగా ప్రవేశించారనే ఆరోపణకు గురైన, స్వదేశానికి తిరుగు ప్రయాణం కావలసి వచ్చిన, యుఎస్ సైనిక విమానంలో పంపిన భారత వలసవాదులు మరొక విధంగా రాయబారులు. భారత ప్రతిభ, వ్యాపారం, సంస్కృతి లేదా నాగరికత గురించి కాకుండా అవకాశాల లేమి, ఏదో విధమైన వివక్షకు గురికావడం, దేశంలో నివసించలేక అక్రమ వలస ఇక్కట్లకు లోనుకావడం గురించి ప్రపంచానికి వారు గుర్తు చేస్తుంటారు. మానవ హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛకోసం వారి ఆందోళన కారణంగాను, విదేశాల్లో భారతీయ శ్రామికులకు అధ్వాన చెల్లింపుల దుస్థితి దృష్టాను ఐరోపా కాలనీలకు భారతీయ శ్రామికుల నిర్బంధ తరలింపుపై జాతీయోద్యమ నాయకత్వం సరైన దృష్టి పెట్టకపోవడం భారతమాత ముఖంపై నల్లని మచ్చ. జాతీయవాద నాయకత్వం నుంచి ఒత్తిడితో బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం 1915 లో లండన్‌లో సామ్రాజ్యవాద ప్రభుత్వానికి ఒక వినతిపత్రం అందజేసింది: 'కాంట్రాక్ట్ కూలీల వలస వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనం ఏమేరకు ఉన్నప్పటికీ, ఆ ప్రశ్న రాజకీయ అంశం ఏమిటం భారత్‌లో బ్రిటిష్ పాలన శ్రేయస్సు తమ మనస్సులో ఉన్నవారు ఎవరైనా దానిని అలక్షం చేయజాలరు.. మధ్యేవాదం, తీవ్ర దృక్పథం ఉన్న భారతీయ రాజకీయ నాయకులు ఈ వ్యవస్థ ఉనికిని బానిసత్వంగా పేర్కొనడానికి వెనుకాడరు. బ్రిటిష వలసవాద సామ్రాజ్యం దృష్టిలో వారి మొత్తం జాతికి బానిస ముద్ర వేస్తారు.' ఇప్పటి అక్రమ వలసదారుల ప్రతిపత్తి అనేక విధాలుగా 19వ, 20వ శతాబ్దాల కాంట్రాక్ట్ కూలీలకు భిన్నమైనది ఏమీ కాదు. 20వ శతాబ్దపు కాంట్రాక్ట్ కూలీల మునిమనవళ్లు, మనవరాళ్లను భారత మాత విదేశీ ప్రతినిధులుగా భారత్‌లో ఇప్పుడు సన్మానించవచ్చు, కానీ, ఇప్పుడు అక్రమంగా వలస వెళుతున్న భారత మాత పిల్లలు అనేక మంది బ్రిటిష్ ఇండియా నిరుపేదలను బానిసలుగా మార్చినవారి కన్నా భిన్నమైనవారు ఏమీ కాదు. చట్టబద్ధమైన వలసదారులను అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల వృద్ధికి దోహదకారులుగా స్వాగతిస్తున్నారు. వారు తమతో మానవ వనరులు లేదా ఆర్థిక మూలధనం తీసుకువస్తుంటారు కనుక వారిని స్వాగతిస్తున్నారు. అక్రమ వలసదారులకు ఆఫర్ చేసేందుకు వారి వేతన కూలీ మాత్రమే ఉంటుంది. వారిద్దరికీ ఆతిథ్య ఆర్థిక వ్యవస్థకు సమకూర్చే సత్తా ఉంటుంది. వారిద్దరు స్థానికులనుంచి ఉద్యోగాలను లాక్కోగలరు. అయినప్పటికీ అభివృద్ధి చెందిన దేశాలు చట్టబద్ధమైన వలసను, అక్రమ వలసను వేర్వేరుగా పరిగణిస్తుంటాయి. జనాభా శాస్త్రాలు సాంఘిక దృక్పథాల పాత్రనే పోషిస్తుంటాయి. మరొక వైపు అక్రమ వలసదారులను ఆతిథ్య దేశం, స్వదేశం రెండింటిలో హీనంగా పరిగణిస్తుంటారు. ఆతిథ్య దేశంలో వారిని సంపదగా కాకుండా, ఒక రుణభారంగా చూస్తుంటారు. స్వదేశంలో వారిని సిగ్గుమాలినవారిగా చూస్తుంటారు, వారు దేశానికి అపఖ్యాతి తెచ్చేవారిగా భావించడం అందుకు కారణం. యుఎస్ అధికారులు అక్రమ వలసదారులుగా గుర్తించినవారి సంఖ్యపైన, తిరిగి పంపినవారి సంఖ్యపైన ప్రస్తుతం మీడియా దృష్టి కేంద్రీకరించింది. గత కొవిడ్ అనంతర ఐదు సంవత్సరాల్లో యుఎస్ కస్టమ్స్, సరిహద్దు రక్షణ సంస్థ అక్రమంగా యుఎస్‌లోకి ప్రవేశించే యత్నం చేసిన లక్షా 70 వేల మంది భారతీయ వలసదారులను నిర్బంధించింది. ఈ సందర్భంగా ఆసక్తికరమైనది ఏమిటంటే, అటువంటి అక్రమ వలసదారుల్లో అధిక సంఖ్యాకులు బాగా అభివృద్ధి చెందిన గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలకు చెందినవారని తెలుస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గణనీయ సంఖ్యలో విదేశాల్లో గుజరాతీలు, పంజాబీలు ఉండడం బంధుత్వాల సాయంతో వలస వెళ్లాలనే మోజుకు, అక్కడ జయప్రదం కావచ్చునే ఆశ ఒక కారణంగా ఉంటున్నది. అయితే, అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో తగిన అవకాశాలు లేకపోవడం కూడా అక్రమ వలసదారుల తెగింపునకు దోహదం చేస్తోంది. అక్రమ వలసదారులను బలవంతంగా తిప్పి పంపించిన వార్త భారతీయుల వలసకు గల ద్వంద్వత్వాన్ని సూచిస్తున్నది. భారత ప్రతిభావంతులను, సంపన్నులను ప్రపంచవ్యాప్తంగా స్వాగతిస్తున్నారు, వారు ఆనందంగా దేశం వీడి వెళుతున్నారు. అయితే, భారత్‌లో ఒత్తిడికి లోనవుతున్నవారిని, తెగిస్తున్నవారిని అంతకంతకు నిరాకరిస్తున్నారు, డొనాల్డ్ ట్రంప్ కూడా ఆ అంతరం చూపుతున్నారు. భారత్‌లో తెగిస్తున్నవారికి ద్వారాలు మూసివేస్తూ, ప్రతిభావంతులకు బాహాటంగా అవకాశాలు కల్పించాలని అనుకుంటున్నానని ట్రంప్ చెప్పారు. ఒక వైపు దిక్కుతోచనివారి అక్రమంగా వలస వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా, మరొక వైపు సంపన్నులు అధిక సంఖ్యలో విలాస జీవనం అన్వేషణలో భారత్‌ను వీడి వెళుతున్నారు. 'మదుపు ద్వారా' నివాసాన్ని, విదేశీ పౌరసత్వాన్ని సంపాదించే క్లయింట్లకు సాయం చేసే 'ప్రపంచ పౌరుల సంస్థ'గా తనను అభివర్ణించుకునే సంస్థ హెన్లీ అండ్ పార్ట్‌నర్స్ 2022లో 6500 మంది సంపన్న భారతీయులు, 2024లో 4300 మంది వేతనం లభించే వలసను కోరుకున్నారని వెల్లడించింది. అభివృద్ధి చెందిన అనేక ఆర్థిక వ్యవస్థలు ఒక ధరకు పౌరసత్వాన్ని ఇవ్వజూపుతున్నాయి. అంతకంతకు అధిక సంఖ్యలో భారతీయులు ఆ ధర చెల్లించేందుకు సుముఖంగా ఉంటున్నారు. 2024 ఆగస్టులో పార్లమెంట్‌లో ఒక ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ సమాధానం ఇస్తూ, 2,25,260 మంది భారతీయులు 2022 లోను, 2,16,219 మంది 2023లోను 'తమ భారతీయ పౌరసత్వాన్ని త్యజించారు' అని వెల్లడించారు. మొత్తంగా 18,80,559 మంది భారతీయులు 2011 -23 కాలంలో తమ పౌరసత్వాన్ని వదులుకున్నారు. ఇక చివరగా చూస్తే, సహజ పరిణామంగా ఉన్న సీమాంతర వలసను 20వ శతాబ్దంలో మాత్రమే చట్టవిరుద్ధమైనదిగా పరిగణించారు. జీవనోపాధి, అవకాశాల అన్వేషణలో మనుషులు కాలక్రమేణా తరలివెళ్లారు. 'శ్వేతజాతి అమెరికన్' జనాభాలో అత్యధిక భాగం యూరప్ నిరుపేదలు, నిరాశాజీవులతో కూడుకున్నదే కానీ యూరోపియన్ ఉన్నత వర్గాలు కాదు. యుఎస్‌కు యూరోపియన్ ఉన్నత వర్గాల వలస 20వ శతాబ్దపు పరిణామం. అది యుద్ధాల మధ్య కాలంలో మొదలై, ఆ తరువాత పెరిగింది. అట్లాంటిక్ మీదుగా నౌకల్లో దాటి యుఎస్‌లోకి ప్రవేశించినవారు యూరప్ బడుగు వర్గాలు, నిరాశాజీవులు. మెరుగైన, స్వేచ్ఛాయుత జీవితం కోరుకుంటున్న అటువంటి వ్యక్తులకు ద్వారాలు తెరచిన అమెరికా ఇప్పుడు ప్రపంచంలోని బడుగు వర్గాల ప్రవేశాన్ని అడ్డుకుంటున్నది. స్వదేశానికి తిరిగి వచ్చిన తరువాత ఈ 'అక్రమ' వలసదారులు తాము నిరాశతో వదలివెళ్లిన సమాజాన్ని ఎలా చూస్తారు? 'అవకాశవాద భూమి'కి వెళ్లి, నామమాత్ర అవకాశాలు కల్పిస్తున్న ప్రదేశానికి తిరిగి రావలసివచ్చిన వారికి జీవితం ఏవిధంగా ఉండబోతోంది? తిరిగి వచ్చినవారి పట్ల, వెనుకకు పంపినవారి పట్ల మనం ఏవిధంగా స్పందిస్తాం? పిఐఒ, ఎన్ఆర్ఐ, రిసి సునాక్‌లు, సత్యనాదెళ్లలు, అజయ్ బంగాలకు ఎంతో గౌరవంగా, ఆడంబరంగా స్వదేశంలో స్వాగతం లభించిం ది. ఇతర ప్రవాసులను మనం ఎలా స్వీకరించాలి?

# మానవవాద సిద్ధాంతకర్త



కొందరు మరణించేవరకు జీవిస్తారు, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారు. రెండవ కోవకు చెందిన వారు పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ. అతి సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య వ్యక్తిగా ఎదిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనసంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తర ప్రదేశ్ లోని మధుర దగ్గర 'నగ్ల చంద్రభాన్' అనే గ్రామంలో జన్మించారు. చిన్నతనంలోనే తల్లి, తండ్రి మరణించిన దీనదయాళ్ జీ మేనమామ ఇంటిలో పెరిగారు. 1925 ప్రాథమిక విద్యకు శ్రీకారం చుట్టిన దయాళ్ కాన్పూర్‌లో బి.ఎ, చదువుతున్నప్పుడు ఆర్ఎస్ఎస్‌తో పరిచయం ఏర్పడింది. 1937లో మొదటి కొద్దిమంది స్వయం సేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారు. అప్పటి నుండి ఆయన జీవిత విధానం, గమ్యం మారిపోయింది. సంఘ్‌లో పనిచేస్తూనే బి.ఎ, డిగ్రీ, ఉపాధ్యాయ శిక్షణ ఎంఎ, ప్రథమ సంవత్సరం పూర్తిచేశారు. సంఘ్ విస్తరణకు పూర్తి సమయం ఇచ్చేందుకు చదువుకు స్వస్తి పలికారు. ఉత్తర ప్రదేశ్‌లోని లఖంపూర్ ప్రాంతానికి ప్రచారకులుగా నియుక్తులైన కొద్ది సంవత్సరాల లోనే ఆ ప్రాంతంలో సంఘ్ కార్యక్రమాలను వికసింప జేశారు. అది గమనించిన సంఘ్ పెద్దలు వారిని ఉత్తరప్రదేశ్ ప్రాంత సహ ప్రచారకులుగా నియమించారు. ఆయన అసామాన్యమైన ప్రతిభా పాటవాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సంఘ్ కార్యక్రమాలు చూస్తూనే పత్రికారంగంపై దృష్టి సారించి రాష్ట్ర ధర్మ ప్రకాశన్ అనే సంస్థ ఏర్పాటు చేశారు. ఆ ప్రకాశన్ ద్వారా "రాష్ట్ర ధర్మ", అనే ఒక మాస పత్రిక, "పాంచజన్య" అనే వారపత్రిక, "స్వదేశ్" అనే దిన పత్రిక ప్రారంభించారు. ఆ పత్రికలు దీనదయాళ్ జీ కార్యదీక్షకు ప్రతీకలుగా నిలిచాయి. 1952లో భారతీయ జన సంఘ్ లో చేరి ఉపాధ్యక్షులుగా నియమితుడైనారు. 1967లో జన సంఘ్ అధ్యక్ష పదవి చేపట్టేవరకు ఆ పదవిలో కొనసాగారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణించాక, పార్టీ బాధ్యతలు భుజాన వేసుకొని విజయ పథంలో నడిపించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక 'స్వదేశ్'లకు సంపాదకులుగా వ్యవహరించారు. భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదం, శంకరాచార్య జీవిత చరిత్ర వంటి పుస్తకాలు, హిందీలో 'చంద్రగుప్త మౌర్య' నాటకం, మరాఠీ నుండి ఆర్.ఎస్.ఎస్ వ్యవస్థాపకులు డా. హెడ్గేవార్ జీవిత చరిత్ర అనువాదం వంటి పలు రచనలు చేశారు. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు ఉన్నాయని వివరించే క్రమంలో "ఏకాత్మతా మానవతా వాదం" అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించారు. గాంధీజీని కాల్చి చంపిన నేరాన్ని హిందూ మహాసభతో పాటు ఆర్ఎస్ఎస్ పై కూడా మోపిన నేపథ్యంలో, ఆనాటి ప్రధాని నెహ్రూజీ సంఘ్‌ను నిషేధించారు. ఆ నిషేధాన్ని తొలగించాలంటూ జరిగిన ఉద్యమానికి ఉత్తర ప్రదేశ్‌లో దీనదయాళ్ జీ నిర్వహించిన పాత్ర గణనీయమైంది. ఈ హత్యానేరంలో సంఘ్ పాత్ర లేదని దీనదయాళ్ జీ పాంచజన్యలో స్పష్టం చేస్తూ ప్రభుత్వ అణచివేత విధానాలకు వ్యతిరేకంగా రాసిన రాతలకు ఆనాటి ప్రభుత్వం పాంచజన్యను నిషేధించింది. దానికి బదులుగా "హిమాలయ" అనే మరో వార పత్రికను ప్రారంభించి తన కలంతో నాటి ప్రభుత్వానికి కలవరం పుట్టించారు. ఈలోగా గాంధీజీ హత్యానేరంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదని భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. జాతి, జాతీయత, భారతీయ సంస్కృతి, ధర్మం మొదలైన విషయాలపై ఆయనలోని అభిప్రాయాలు, మౌలిక సిద్ధాంతాలు తదితరాలపై ఆయన రచనా వ్యాసంగం కొనసాగింది. నాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ విధానాలు, భారతీయ తత్వజ్ఞాన సారాన్ని దేశ కాల మాన పరిస్థితులకు అనుగుణంగా అన్వయించి సామ్రాట్, చంద్రగుప్త, జగద్గురు శంకరాచార్య అనే చారిత్రక నవలలను కూడా దయాళ్‌జీ రాశారు. 1951లో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ప్రధాని నెహ్రూ విధానాలకు నిరసనగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి బయటికి వచ్చారు. ఆనాడు దేశవ్యాప్తంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి నెహ్రూ అనుసరిస్తున్న, ముస్లిం సంతుష్టీ కరణ, హిందూ ధర్మ వ్యతిరేక విధానాలను ఎదుర్కొనడానికి, భారతీయ సంస్కృతి సభ్యులతో, జాతీయ భావాలతో కూడుకున్న రాజకీయ పార్టీని స్థాపించాలనే ఉద్దేశంతో ఆనాటి ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ గురూజీ సహాయాన్ని అర్థించారు. ఆయన కోరిక ప్రకారంగా పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ జీ, జగన్నాధరావు జీ, సుందర్ సింగ్ భాండారి లాంటి మరి కొందరు యువకులను అప్పగించారు. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 1951 అక్టోబరు 21న ఏర్పాటు చేసిన జనసంఘ్ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా దీనదయాళ్ జీ ఎన్నికైనారు. పార్టీ స్థాపించిన మూడు మాసాలకే 1952లో జరిగిన జనరల్ ఎన్నికలలో పోటీ చేసిన నాలుగు జాతీయ రాజకీయ పార్టీలలో ఒకటిగా జనసంఘ్ ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందింది. తన ఉనికిని సాధారణ ఎన్నికలలో రుజువు చేసుకో గలిగింది. దీనికి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంతో పాటు దీనదయాళ్ జీ సమన్వయ కౌశలం కూడా తోడైంది. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణం తర్వాత జనసంఘ్ నామరూపాలు లేకుండా పోతుందని ఆశించిన వారి ఆలోచనలను తలకిందులు చేస్తూ పార్టీని దేశ వ్యాప్తంగా పటిష్ఠ పరచిన ఘనత దీనదయాళ్‌జీకి ఆయన సహచరులకు దక్కుతుంది. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారికి సవాలు విసురుతూ, ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించాడు. భారతీయ జనసంఘ్ అఖిల భారత కార్యదర్శిగా ఎక్కువ కాలం పనిచేసిన దీనదయాళ్‌జీ కార్యకర్తల హృదయాలను మలిచి వారి మనస్సులలో అతి స్థిర స్థానాన్ని చూరగొన్నారు. సుఖమంటే ఏమిటో తెలియక కష్టాలనే చవిచూస్తూ దేశ సేవ నిమగ్నమై దానినే జీవన కార్యంగా స్వీకరించాడు. జనసంఘ్‌లో చేరినప్పటి నుంచి మహారథియై పార్టీకి సారథ్యం వహించి, దేశ రాజకీయాలలో జనసంఘ్‌కు ప్రత్యేక స్థానాన్ని కల్పించడంలో కృతకృత్యులై 1967లో పార్టీ అఖిల భారత అధ్యక్షుడు కాగలిగారు. కాలికట్‌లో జరిగిన అఖిల భారత జనసంఘ్ మహాసభలో భారత దర్శనాన్ని ప్రదర్శింపచేసి విశేష కీర్తి నార్జించారు. ఆ కీర్తియే జనసంఘ్ సిద్ధాంత వ్యతిరేకుల కినుకకు కారణమైంది. రాజకీయాలకు చిత్త శుద్ధి గల నేత బలి అయినారు. ఉత్తర ప్రదేశ్‌లోని మొగల్ సరాయి రైల్వే స్టేషన్‌లో 1968 ఫిబ్రవరి 11న రైలు పట్టాల వద్ద శవమై కనిపించారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణం మాదిరిగానే దీనదయాళ్‌జీ మరణం కూడా పలు అనుమానాలకు దారితీసింది.

# అజరామరం ఆ గానం



భారతావనిలో ఎందరో గాయకులు ఉద్భవించారు. ఎందరో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. కాని సంగీత ప్రియుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన ఘనత ఘంటసాల మాస్టారుకే దక్కుతుంది. ప్రముఖ గాయకులుగా, తెలుగు సినీ సంగీత దర్శకులుగా, జైలు కెళ్ళిన స్వాతంత్ర్య సమర యోధులుగా ఎనలేని కీర్తినార్జించిన గాన గంధర్వుడు తెలుగువాడు కావడం గర్వకారణం. 1922 డిసెంబర్ 4న గుడివాడ సమీప చౌటపల్లి గ్రామంలో ఘంటసాల సూర్యనారాయణ, రత్నమ్మలకు జన్మించిన వేంకటేశ్వరరావు నామాంకితుడైన ఘంటసాల, బాల్యం నుండే సంగీతం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. కచేరీలలో తండ్రి మృదంగం సహకారం అందించడానికి వెళుతూ, కుమారుడిని భుజంపై ఎత్తుకుని పాటలు పాడుకుంటూ తీసుకెళ్ళేవారు. కచేరీలలో నాట్యం చేస్తూ, బాల భరతుడు అనిపించు కున్నారు, తాము గొప్ప సంగీత విద్వాంసుడు కావాలనే తమ 11వ ఏట మరణించిన తండ్రి ఆకాంక్షను సాకారం చేయ దృఢ సంకల్పులై, ఒకసారి ఒక సంగీత కచేరీలో పోటీపడి ఓటమి చెందగా, పట్టుదల మరింత పెరిగి, గురుకులాలలో చేరి, కట్టుబాట్లకు తట్టుకోలేక తిరిగి వచ్చేసారు. కొందరు విద్వాంసుల ఇళ్ళల్లో బట్టలుతికి, వంటచేసి, సంగీతా భ్యాసం చేసి, తర్వాత తమ దగ్గరున్న నలభై రూపాయల విలువైన బంగారు ఉంగరాన్ని కేవలం ఎనిమిది రూపాయలకే విక్రయించి, ఆంధ్రరాష్ట్రంలోని ఏకైక సంగీత కళాశాల ఉన్న విజయ నగరానికి చేరుకున్నారు. రోజుకో ఇంటిలో భోజనం చేస్తూ, జోలెకట్టి అడుక్కుంటూ, ఎల్లమ్మ గుడిలో తల దాచుకున్న ఘంటసాలను పట్రాయని సీతారామశాస్త్రి యాదృచ్ఛికంగా చూడడం, తన ఇంట ఉచితంగా శిక్షణ నివ్వడానికి శాస్త్రి అంగీకరించడం ఘంటసాల జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన. పేదవాడైన శాస్త్రి, ఘంటసాలకు మధూకర (ఉంఛ వృత్తి) నేర్పించారు. తర్వాత కళాశాలలో చేరి, 4ఏళ్ళ కోర్సును రెండేళ్లకే పూర్తి చేశారు. కొన్నాళ్ళు విజయ నగరంలో కచేరీలు చేసి స్వగ్రామం చౌటపల్లికి చేరుకుని, ఉత్సవాలలో, వివాహ తదితర సందర్భాలలో గాన కచేరీలు చేసి, పాఠాలు నేర్పారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, రెండేళ్ళు అలీపూర్ జైల్లో కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1944 మార్చి 4న తమ మేనకోడలు సావిత్రిని పరిణయమాడారు. తమ వివాహ సందర్భంలో స్వయంగా సంగీత కచేరీ చేశారు. అత్తవారి ఊరిలో సముద్రాల రాఘవాచారిని కలవగా, ఆయన సూచనపై, రెండు మాసాలు కచేరీలు చేసి, సమకూర్చుకున్న డబ్బుతో, అప్పు చేసి మద్రాసుకు చేరుకున్నారు. రాఘవాచారి ద్వారా నాటి సినీ ప్రముఖులైన చిత్తూరు నాగయ్య, బి.ఎన్.రెడ్డిల సమక్షంలో పాటలు పాడి, ప్రశంసాపాత్రులైనారు. పానగల్ పార్కులో నిద్రిస్తూ సముద్రాల చొరవతో మద్రాసు రేడియో కేంద్రంలో లలిత సంగీత గాయకునిగా అవకాశం పొందారు. కొన్ని గీతాలు రచించి, స్వరకల్పన చేసి, స్టేషన్ ద్వారా పాడారు. తర్వాత కాలంలో భువన విజయం పేరుతో వాటిని గ్రంథస్థం గావించారు. సినిమాలలో చిన్నచిన్న వేషాలు వేసారు. "స్వర్గసీమ" చిత్రంలో తొలిసారి నాగయ్య, బి.ఎన్.రెడ్డిలు అవకాశం ఇవ్వగా, భానుమతితో పాడిన పాటకు 118 రూపాయల పారితోషికం పొందారు. భానుమతి రామకృష్ణలు తీసిన రత్నమాల చిత్ర సహాయ సంగీత దర్శకత్వ అవకాశం పొంది, తర్వాత బాలరాజు, మనదేశం లకు సంగీత దర్శకులైనారు. 1951లో విడుదలైన "పాతాళ భైరవి" ఘన విజయం ఘంటసాలకు ఎనలేని పేరు తెచ్చి పెట్టింది. మల్లీశ్వరి తర్వాత 1953లో దేవదాసు, 55లో అనార్కలి, 57లో మాయాబజార్ లాంటి హిట్ సినిమాలు ఘంటసాలను సాటిలేని మేటి గాయకునిగా నిలబెట్టాయి. 1970 వరకూ హీరో లకు, విలన్లకు, కమేడియర్లకు పాడిన ప్రతి పాటా మాస్టరుదే కావడంతో ఆయన సినీ సంగీత సామ్రాజ్యానికి మకుటం లేని మహారాజయ్యారు. 1970లో పద్మశ్రీ పురస్కారం గ్రహించారు. 71లో ఐరోపా, ఆమెరికాలలో ప్రదర్శనలు నిర్వహించారు. ఆరోగ్యం క్రమేపీ క్షీణించి చివరకు 1974 ఫిబ్రవరి 11న యావదాంధ్ర సంగీత ప్రియులను శోకసంద్రంలో ముంచి, స్వర్గస్తులైనారు. కరుణశ్రీ, జాషువా, మల్లాది రామకృష్ణశాస్త్రి వంటి వారి ప్రశంసలకు పాత్రులై, వారి రచనలను వీధి పాటలుగా, నూతన ఒరవడితో శైలితో పద్యాలుగా, సామాన్య జన బాహుళ్యానికి అందుబాటులోకి తెచ్చిన ఘనత మాస్టారుడే. సాంప్రదాయ సంగీతానికి భంగం వాటిల్ల నీయకుండా, సామాన్య సంగీత ప్రియులకు సైతం హృదయ రంజకంగా పాడిన "శేషశైలావాసా", "ఏడు కొండ స్వామి", రహస్యం, లవకుశ, నర్తనశాల, ఒకటేమిటి పాడిన పాటలెన్నో పండిత పామర ప్రశంసాపాత్రాలైనాయి. జన్మతః లభ్యమైన సుమధుర గంభీర గాత్రంతో గానం చేసిన "భగవద్గీత అజరామర సుస్వరాన్ని కలిగిన ఘంటసాలను అనునిత్యం స్మరణీయునిగా చేస్తూనే ఉంది.

http://www.agnidharanews.com అగ్నిధార

# రామగుండం కమిషనరేట్ ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ వారియర్

## సైబర్ వారియర్ తో.... సైబర్ నేరాల కట్టడిపై ప్రత్యేక దృష్టి



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** సైబర్ నేరాల కట్టడిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ( టీఎస్‌సీఎస్‌బీ) ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ లో ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రతి పోలీసు స్టేషన్‌లో ఉన్న సైబర్ వారియర్ సిబ్బంది కి పోలీసుస్టేషన్లలో నమోదయ్యే సైబర్ నేరాల దర్యాప్తును తీసుకోవాల్సిన చర్యలు పై క్రోసిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తూ సిపి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... అనుకోని రీతిలో సైబర్ నేరానికి గురైతే ఖంగారు పడకుండా ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు. “సైబర్ వారియర్” అందుబాటులోకి వస్తారు. సైబర్ వారియర్స్ 1930 ఫోన్‌లో ఫిర్యాదులను స్వీకరించడం, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (%చీజ౧్రా%)లో నేరాన్ని నివేదించడం, అనుమానిత ఐడెంటిఫైయర్‌లను విశ్లేషించడం, అలాగే సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలపై దర్యాప్తు చేయడం వంటి వాటిపై వారికి శిక్షణ, అవగాహనా కల్పించడం జరిగిందని పోలీస్ స్టేషన్, టీఎస్‌సీఎస్‌బీ మధ్య సైబర్ వారియర్లు సమన్వయ కర్తలుగా పని చేస్తారని సీపీ గారు తెలిపారు. శిక్షణ పొందిన వారు విధులు నిర్వహించే పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే సైబర్ నేరాల విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉంటారని అన్నారు.సైబర్ వారియర్స్ కి ప్రత్యేకంగా ఒక సెల్ ఫోన్, సిమ్ కార్డ్ ను అందజేశారు. ప్రజలు సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు, ఎన్సీఆర్జీ పోర్టల్లో గాని, దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరం ద్వారా మోసపోయిన డబ్బును త్వరగా ఇప్పించే విధంగా నూతన పద్ధతిపై సైబర్ వారియర్స్ కు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇది వరకే సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు ఎవరన్నా ఉంటే వారి డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేస్తారని అన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలని సీపీ గారు సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపో తున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సిబ్బంది చిరంజీవి, నరేష్, కోటేష్ సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.'

# ఆత్మ రక్షణకు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలి

## గోదావరిఖని ఏసిపి మడత రమేష్



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం) :** శరీరం దారుఢ్యం పెంపొందించడంతో పాటు,ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరమని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం నాడు రామగుండం 4 వ డివిజన్ కృష్ణానగర్ లోని లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్లో విక్టరీ శోటోఖాన్ కరాటే అసోసియేషన్ దూ ఇండియా సురేష్ మాస్టర్ ఆధ్వర్యంలో బెల్ట్ అవార్డింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపి మడత రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల కాలం లో బాలికలు మహిళలపై జరుగుతున్న దాడుల గురించి తెలిపారు. ఇలాంటి పరిస్థితులలో చిన్నప్పటి నుంచే బాలికలకు కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్పించాలని చెప్పారు. పిల్లలు కూడా చిన్నప్పటి నుంచే శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. కేవలం చదువే కాకుండా విద్యార్థులను క్రీడల వైపు కూడా తల్లిదండ్రులు ప్రోత్సహిం చాలని కోరారు. పిల్లలకు తమ ఆత్మ రక్షణ కోసం కరాటే లో శిక్షణ అందిస్తున్న మాస్టర్ సురేష్ ను అభినందించారు. అందరికీ జీవితంలో కరాటే అనేది ముఖ్యమైనదని ప్రతి ఒక్కరికి అవసరమైన సమయంలో ఉపయోగ పడుతుందని, కొం దరికి ఉపాధి కూడా కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ రాజేశ్వరరావు, గ్రాండ్ మాస్టర్ మల్లికార్జున్ గౌడ్, విఎస్ కే ఐ చైర్మన్ సదాశివుడు, ఎస్బి ఎస్సై రామకృష్ణ , ఎన్టిపిసి పట్టణ కమిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆసిఫ్ పాషా, బచ్పన్ పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లి తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబాలకు పరామర్శ



## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండల కేంద్రంలో ఇటీవల మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మాలె మల్లేష్ గౌడ్ తండ్రి లక్మయ్య మరణించిన విషయం తెలిసి మల్లేష్ గౌడ్ ని వారి నివాసంలో కలిసి పరామర్శించి తన సంతాపాన్ని తెలియజేయడం జరిగింది.అలాగే కడ్తల్ మండల సాక్షి రిపోర్టర్ కందికంటి మల్లేష్ గౌడ్ తల్లి యాదమ్మ కూడా ఇటీవల మరణించిన విషయం తెలిసి వారిని కూడా వారిని కూడా వారి నివాసంలో కలిసి పరామర్శిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో,సీనియర్ నాయకులు సత్యం,జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ గౌడ్,జిల్లా సెక్రటరీ రాజేష్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బోస్ రవి,తాలూకా వైస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్ బాబా,శబ్బు,పట్టణ అధ్యక్షుడు బాను కిరణ్,కృష్ణ ముదిరాజ్,బాలకృష్ణ,శ్రీకాంత్ లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తల్లోజు రఘు,ఎగిరిశెట్టి లింగం, ఎం.డి.రఫీ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి



## కల్యాణంలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల పట్టణ కేంద్రంలోని. శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి హాజరైనటాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వామి వారి కళ్యాణం అనంతరం స్వామి వారి దర్శనం చేసుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపైన ఎల్లపుడూ ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు రాధా కృష్ణ ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందజేత



## మాజీ జెడ్పీటీసి దశరథ్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన మూడ నరసమ్మ అనారోగ్యం తో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే నరసమ్మ ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నరసమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించగా మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5000, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఇటీవల గడ్డమీది తండా గ్రామపంచాయతీలో అనారోగ్యంతో మరణించిన చినావత్ అఖిల కుటుంబ సభ్యులను పరామర్శించి అఖిల కుటుంబ సభ్యులకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు నరసింహ ,అశోక్, రామచంద్రయ్య, రాజు, రమేష్, బన్సీ, శ్రీను, సోమ్లా, శంకర్ ,రవి ,కృష్ణ ,గిరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగితం లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**అగ్నిధారన్యూస్ “(సంగారెడ్డి)”** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పరిధిలోని సింగితం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002 -03 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని నిర్వహించు కొని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 22 సంవత్సరలా క్రితం విడిపోయిన విద్యార్థులు ఒకేచోట కలిసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలకు బీరువా ను బహుమతిగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాయులు వివిధ గ్రామాలకు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# నూతన దంపతులను ఆశీర్వదించిన మార్షల్ దుర్గం నగేష్

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, భారత్ బచావో వ్యవస్థాపకులు జనగామ జిల్లాకు చెందిన గాదె ఇన్నయ్య– పుష్పలత దంపతుల కుమార్తె శ్వేతా రెడ్డి కి పెద్దపల్లి జిల్లా ఆరెంద గ్రామానికి చెందిన పర్తిరెడ్డి భారతి– రాజి రెడ్డి(లేట్) దంపతుల కుమారుడు సురేష్ రెడ్డి లకు ఆదివారం రాత్రి అరెంద గ్రామంలో నిర్వహించిన వివాహ రిసెప్షన్ వేడుకలకు సమతా సైనిక రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమ పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా దంపతులను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో పదికాలాలపాటు చల్లగా వర్ధిల్లాలని, వారి దాంపత్య జీవితం ఆదర్శవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పేగ భూమయ్య, దుర్గం విశ్వనాథ్, కుమ్మరి యువరాజ్, చందనగిరి శివప్రసాద్, కోట మహేష్, జనగాం రామస్వామి, ఆరెంద నేతకాని సంఘం గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవ లాలయ్య జన్మదిన వేడుకలు

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం ఉపాధ్యక్షులు దేవ లాలయ్య 73 వ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవ లాలయ్య చేత కేక్ కట్ చేపించి మిఠాయిలు పంచారు. అనంతరం శాలువాతో సన్మానించి బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఆకుల రాంకిషన్, తిరుమల సురేందర్ గౌడ్, దుర్గం నర్సయ్య, మంగళంపల్లి రాంనారాయణ, ఏడెల్లి వెంకటేశ్వర్లు తదితరలు పాల్గొన్నారు.

# బీసీ భవనం కోసం నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మున్సిపాలిటీలో బీసీ కమ్యూనిటీ హాల్ కోసం నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొటికారి కిషన్ జీ సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం మంథని మున్సిపల్ పరిధిలో ఐదు గుంటల స్థల ఇచ్చేందుకు మున్సిపల్ పాలక వర్గం తీర్మానం చేశారని, అంతకు పూర్వం బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఐదు లక్షల కేటాయించారని, ఆ నిధులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా వారు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, నాయకులు కుడుదుల వెంకన్న, తదితరులు ఉన్నారు.

# నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో సంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటన



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నేడు కల్వకుర్తి నియోజకవర్గంలోఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కార్యక్రమాల వివరాలుఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నపదవ తరగతి విద్యార్థుల ప్రేరణా సదస్సు కార్యక్రమానికిముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. స్థలం:–ఆమనగల్ పట్టణ కేంద్రం శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్,కల్వకుర్తి రోడ్డు.ఉదయం 10:00 గం.లకు.కావున ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందుబాటులో ఉన్న అభిమానులు, శ్రేయోభిలాషులందరు పాల్గొన గలరు.

# వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కడ్తాల మండల కేంద్రంలోనీ లబ్ధిదారులకు స్ప్రింకర్లను పంపిణీ చేయడం జరిగింది అనంతరం మాడ్గుల మండలం దిల్వార్ ఖాన్ పల్లిలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అలానే కల్వకుర్తి మండలంలోని రఘుప తిపేట రామగిరిలో ప్రజలతో బ్రహ్మో త్సవాలలో పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.కడ్తాల్ మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం బ్రహ్మోత్సవాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆనంద్ కుమార్, అశోక్ రెడ్డి,సంజీవ్ యాదవ్, రమాకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్లమెంట్ కార్యదర్శి మధుసూ దన్ రెడ్డి,హరీష్ రెడ్డి,తది తరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**అగ్ని ధారా న్యూ సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల పరిధిలోని మల్గి లో దాతల సహకారంతో మల్గి మల్లన్న పాదాల నుండి మల్గి మల్లన్న గుట్ట పై వరకు సిసి రోడ్ నిర్మాణం గురించి భూమి పూజ చేసిన మాజీ సర్పంచ్ మల్గి మల్లన్న ఆలయ కమిటీ అధ్యక్షులు జట్గొండ మారుతి వారితో పాటు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిద్ధారెడ్డి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మహేష్ నగేష్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు

## నామినేషన్ పత్రాలు జిల్లా కలెక్టర్ అందజేత



**పోకల నాగయ్య రాజేష్ యాదవ్**

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** కరీంనగర్ కలెక్టర్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ కి అందజేసిన స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పోకల నాగయ్యతో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ అందజేయడం జరిగింది. కార్యక్రమంలో పెరిక సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ డిఎల్ఎఫ్ జిల్లా బాధ్యులు రాష్ట్ర బాధ్యులు సదానందం రాజు గఫూర్ సత్యనారాయణ రాజు మధుకర్ పైడిపల్లి వెంకట్ చెరుకుపల్లి రాజిరెడ్డి పత్తి రాజిరెడ్డి అంజి బాబు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ప్రధాని మోదీ ప్రశంస పత్రం



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**వనపర్తి చాణక్య హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి బి. ప్రణయ్ కుమార్ కు భారత ప్రధాని నరేంద్ర మోడీ నుండి ప్రశంసా పత్రం పంపించడం జరిగిందని చాణక్య హై స్కూల్ ప్రిన్సిపాల్ సాజు పాల్ తెలిపారు.గత సంవత్సరం దసరా సెలవుల సమయంలో గుజరాత్ వడ్ నగర్ లో ప్రేరణ అనే వ్యాసరచన శిక్షణ కార్యక్రమం వారం రోజులపాటు జరిగింది. ఈ కార్యక్రమానికి దాదాపుగా 600 మంది విద్యార్థులు పాల్గొని శిక్షణ పొందగా, వనపర్తి జిల్లా నుంచి వెళ్లిన ప్రణయ్ కుమార్ కు ప్రశంసా పత్రం రావడంతో చాణక్య హై స్కూల్ ప్రిన్సిపల్ , తోటి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## డాక్టర్ భీమా నాయక్ కి పరామర్శ



**అగ్నిధారన్యూస్ వనపర్తిజిల్లా :** రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వనపర్తి పట్టణం టీచర్స్ కాలనీ కి చెందిన డాక్టర్ సుగుణావత్ భీమా నాయక్కి ఆపరేషన్ అయినందుకు ఆయన ఇంటికి వెళ్లి చిన్నారెడ్డి పరామర్శించడం జరిగింది. వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని ఆరోగ్య నియమాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని భీమానాయక్ కి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన వెంటస్టేట్ యూత్ కాంగ్రెస్ నాయకులు రవికిరణ్, వనపర్తి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో విద్యార్థుల ప్రతిభ



**అగ్నిధార న్యూస్. మందమర్రి మండలం ఫిబ్రవరి 10. :** మంచిర్యాల జిల్లా :అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో మందమర్రి విద్యార్తి ని.అరికిళ్ల వీలుత్న ప్రతిభ

ఆదివారం రోజు న, హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో..న్యూ డ్రాగన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో.. ఇంటర్నేషనల్ కరాటే టోర్నమెంట్స్ నిర్వహించడం జరిగింది. ఇందులో మందమర్రికి చెందిన, అరికిళ్ల లావణ్య. ప్రశాంత్ దంపతుల ప్రధమ పుత్రిక, విలుత్న, కాంపెల్లీ శ్రీనివాస్ బిగ్ టీవి వీడియో జర్నలిస్ట్ మనుమరాలు.

బిఎంఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు అండర్ 14 కటాస్ విభాగంలో, జి. సాయిస్ గోల్డ్ మెడల్, ఆర్ కృతిక్ సిల్వర్ మెడల్, అరికిళ్ల విలుత్న సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది. వీరిని సినీ యాక్టర్ భానుచందర్ బహుమతి ప్రధానం చేయడం జరిగింది.బిఎంఆర్ అకాడమీ బండారి సంతోష్, మాస్టర్ కర్ర వెంకటేష్, శశి ని అభినందించడం జరిగింది.




**అగ్నిధారన్యూస్** "(సంగారెడ్డి)" సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ రాయిపల్లి గ్రామానికి చెందిన బుర్జుకాడి మహమూద్ సాబ్ ఇటీవల కరెంట్ సర్క్యూట్ వల్ల ఇళ్లు మొత్తం కాలిపోవటం జరిగింది. వారి కుటుంబానికి భవాని ఫర్టీలైజర్ యజమాని తుమ్మూరి తుల్జయ్య గారు 10000/- రూపాయలు ఆర్థిక సహాయం మరియు నిత్యావసర సరుకులు అందించటం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నేత కాశీ బస్వరాజ్ పాటిల్,మండల బీఆర్ఎస్ యువ నాయకుడు మల్లు పటేల్,మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి అశోక్ గ్రామ కుర్మసంఘం అధ్యక్షులు, రుక్మమొల్ల అశోక్,గ్రామ పెద్దలు విజప్ప పటేల్, మాణేప్ప పటెల్,యాదుల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతన మానసిక ప్రశాంతత, ఆత్మస్థైర్యం కలిగిస్తుంది





**పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నరావుల**

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** దైవచింతన ఆత్మస్థైర్యాన్ని మానసిక ప్రశాంతతను ఇస్తాయని సోమవారం పలు పూజా కార్యక్రమంలో పాల్గొన్న రావుల చంద్రశేఖరరెడ్డి మాజీ ఎం.పి,రాష్ట్ర బి.ఆర్.ఎస్ నాయకులు అన్నారు.కొత్తకోట కానయపల్లి గ్రామాలలో మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం తమ ఇంటి దైవం అయిన వెంకటగిరి గట్టు శ్రీ శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు పట్టువస్త్రాలు సమర్పించి రావుల వరలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కొత్తకోట పట్టణములో నూతనంగా నిర్మించిన అంబా భావాని ఆలయములో శిఖర,గరుడ స్తంభ, కలశ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయ పూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనది అని భక్తి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో యువత పాల్గొని సమాజములో శాంతి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. దైవ దర్శనం,ఆధ్యాత్మిక కార్యక్రమాల వల్ల మానసిక ప్రశాంతత ఆత్మస్థైర్యం కలుగుతాయని మంచి కార్యక్రమాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# చిన్న బోయిన సిగ్నల్ వ్యవస్థ

**అగ్ని ధారన్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రధాన రహదారులకూడళ్ళలో వాహనదారులు తికమక పడుతున్నారు ఏర్పాటుచేసిన సిగ్నల్ వెలగడం లేదు చాలా చోట్ల ట్రాఫిక్ పోలీస్ షెల్టర్లుఏర్పాటు చేసినప్పటికీ ఏ ఒక్కరోజు వాటిలో పోలీసులు విధులు నిర్వహిస్తున్నట్లు కనబడలేదని వాహనదారులు చౌరస్తా దగ్గర ప్రయాణం చేయాలంటే భయాందోళన పడుతున్నారని కొన్ని ప్రాంతాలలో కొత్తగా ప్రయాణించే వాహనదారులకు రహదారులు ఎటు వెళ్ళాలో తెలియక వాహనాలను నిలిపి రోడ్డు వెంబడి ఉన్న జనాలను తెలుసుకొని వెళ్లవలసి వస్తుంది. ముఖ్యంగా నాగవరం ఎక్స్ రోడ్ దగ్గర కొత్తకోటకు, పెద్దమందడికి వెళ్లే బస్సులు ఇటు కొత్తకోట వైపై ,అటు పెద్దమందడి వైపు వెళ్తున్నయో తెలియక కన్ఫ్యూజ్ అవుతూ ప్రమాదాలుజరుగుతున్నాయి,అక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడం వేగనియంత్రిక బోర్డులేకపోవడం ,కొత్తకోట ఎటువైపు పెద్దమందడి ఎటువైపు అని వాహనదారులు అడిగి తెలుసుకుని వెళ్లవలసి వస్తుంది భగీరథ చౌరస్తా దగ్గరప్రయాణికులకు,భయాందోళనస్థితిలో ఎన్నోసార్లు ఆక్సిడెంట్లు అయినా సందర్భాలు ఉన్నాయి భగీర చౌరస్తా దగ్గర దీనిపై ఆర్ అండ్ బి అదేకారులు దీనిపై దృష్టి ఉంచి ఈ సమస్యను పరిష్కరించాలని వాహనదారులు ముఖ్యంగా చౌరస్తాలో ఉండే వ్యాపారస్తులు కోరుతున్నారు.





## సంవత్సరకాలం గడిచిన, ప్రారంభం కానీ పబ్లిక్ అన్ టాయిలెట్స్

**బి ఎస్ పి పార్టీ, అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్**



**అగ్ని ధార న్యూస్. మందమర్రి ఫిబ్రవరి 10. :** మందమర్రి మార్కెట్లో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోనీ, పబ్లిక్ టాయిలెట్స్ శంకుస్థాపన చేసి 13 నెలల గడిచిన ఇంతవరకు ప్రారంభించకపోవడంతో.. పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గత సంవత్సరం జనవరి 21న లాంఛనంగా శంకుస్థాపన పనులు ప్రారంభించిన చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి, మూడు నెలల కాలంలో అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్ తో పాటు, సంబంధిత అధికారులను ఆదేశించారు. శంకుస్థాపన చేసి, 13 నెలల గడిచిన ఇంతవరకు ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఇప్పటికైనా ఎమ్మెల్యే పట్టణ ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే పబ్లిక్ టాయిలెట్స్ పనులను పూర్తి చేయించి, అందుబాటులోకి తీసుకురావాలని పట్టణ ప్రజల తరపున బి ఎస్ పి పార్టీ డిమాండ్ చేస్తుంది.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డికి మద్దతు: జంగం శ్రీశైలం




మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగం శ్రీశైలం తెలిపారు. తమ సంఘం తరపున మద్దతు లేఖను కరీంనగర్ లో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి, పీఆర్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి సమక్షంలో మద్దతు లేఖను అందజేశారు. దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినందున వంగ మహేందర్ రెడ్డి గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా.. ఎంపీ గడ్డం వంశీ కృష్ణ జన్మదిన వేడుకలు



**అగ్నిధార న్యూస్. మందమర్రి ఫిబ్రవరి 10. :** పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ కృష్ణ జన్మదినం సందర్భంగా.. సోమవారం రోజున, పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో.. మందమర్రి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో,జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా..కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సొతుకు సుదర్శన్ పుల్లూరి లక్ష్మణ్ పైడిమల్ల నర్సింగ్, లు మాట్లాడుతూ... కాకా వెంకటస్వామి తనయులు చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి వారసుడిగా, రాజకీయాల్లోకి అడుగుపెట్టి వారి ఆశయాలను కొనసాగిస్తూ.. పెద్దపల్లి పార్లమెంటు చెన్నూరు నియెాజకవర్గం లో దాదాపు 100 కోట్ల అభివృద్ధి చేపట్టిన, గడ్డం వంశీకృష్ణ ని, ఎల్లప్పుడూ చెన్నూరు ప్రజలు మరిచిపోరని, అలాగే కేంద్ర బిజెపి సింగరేణి ప్రైవేటీకరణ చేద్దామనే ఆలోచనలో ఉంటే, గడ్డం వంశీకృష్ణ మొట్టమొదటిసారిగా.. పార్లమెంటులో సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకుంటానని చెప్పడం జరిగింది. అలాగే వారి కుటుంబం ఎల్లప్పుడూ.. కార్మికుల కొరకు ప్రజల కొరకు పాటుపడే కుటుంబం అని, ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో.. సింగిల్ విండో చైర్మన్ ఎస్. ప్రభాకర్ రావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు, నెరువట్ల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గడ్డం రజిని, పట్టణ ఉపాధ్యక్షులు కనకం రాజు మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి. జమీల్, మంకు రమేష్, ఎండి సుకుర్, మహంతు, అర్జున్, ఎర్ర రాజు, మంద తిరుమల్, వడ్లూరి సునీల్ కుమార్, బుర్ర ఆంజనేయులు గౌడ్, సొతుకు ఉదయ్, అంకం రాజ కుమార్, నామిని ముత్తయ్య, బండి శంకర్ గౌడ్, రెడ్డి ఐలయ్య, సురేందర్, రాయబారం కిరణ్, శ్రీనివాస్, ముదారం శేఖర్ ,తుంగ పిండి విజయ్, వీరన్న, లక్ష్మణ్, ఎండి ఇసాక్, ఎండి జావిద్, ఖాన్, మహిళా నాయకురాలు పోచంపల్లి లక్ష్మి, కవిత, గోలేటి లక్ష్మి, రమేష్, వెంకటాద్రి శ్రీనివాస్, రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో.. ఎంపీ జన్మదిన వేడుకలు

**అగ్ని ధార న్యూస్. మందమర్రి ఫిబ్రవరి 10. :** మందమర్రి పట్టణం లో..బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి పేదల పెన్నిధి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష జన్మదినం సందర్భంగా.. అఖిల భారత యాదవ మహాసభ, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో.. మంద మర్రి పట్టణం లోని, మారుతి నగర్ లో అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఎంపీ, కుటుంబ సభ్యుల పేరు మీద, ప్రత్యేక పూజలు చేసి అర్చన చేపించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు, అభిమానులు, పాల్గొన్నారు.


# కులగణన సర్వే పారదర్శకంగా జరిగింది

**కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదన్న ఎమ్మెల్యే జీఎస్సార్..**

**2014లో సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా బయటకు చెప్పలేని భారాసా ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటు..**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే భరించలేక కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు..**

**మొగుళ్ళపల్లిలో జరిగిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అవగాహన సభలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**



**మొగుళ్లపల్లి :** తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే అత్యంత పారదర్శకంగా జరిగిందని, కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు సోమవారం రోజున భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అవగాహన సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అంతకు ముందు మొగుళ్లపల్లి ఎంట్రన్స్ లోని రావి చెట్టు నుండి బస్టాండు సెంటర్ వరకు కాంగ్రెస్ నేతలు భారీ ర్యాలీ నిర్వహించగా, ఆ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పారదర్శకంగా జరిగిందని అన్నారు. కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదని ఎమ్మెల్యే అన్నారు. 2014లో భారాసా సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా బయటకు చెప్పలేని, ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే భరించలేక కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే అన్నారు. ఎంతో శాస్త్రీయంగా ప్రభుత్వ సిబ్బందిని పెట్టి ఇంటింటికి తిరిగి పరిశీలించి వివరాలు సేకరించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస – బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని ఎమ్మెల్యే ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధ్యమైనంత మేరకు ఎక్కువ స్థానాలు ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలని నేతలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు గ్రామాలలో కలిసికట్టుగా పనిచేయాలని, వర్గాలుగా విడిపోయి గ్రామాలల్లో ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే అన్నారు.

# దూర విద్యను దూరం చేయద్దు

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్డిఎల్సిఈ దూర విద్యా ఆధ్యయన కేంద్రం యాథావిధిగా కొనసాగించాలి**

**కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఢ రిజిస్ట్రార్ లను కోరిన మద్దెల దినేష్.**

**గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న ఎస్డిఎల్సిఈ దూర విద్యా అధ్యయన కేంద్రాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కాకతీయ యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ లను కోరడం జరిగిందని ఒక ప్రకటన లో తెలిపారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడు తూ గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్డిఎల్సిఈ అధ్యయన కేంద్రం గత 26 సంవత్సరాల కు పైగా విజయవంతంగా కొనసాగుతున్నదని ఆయన అన్నారు. యూజీసీ నిర్ణయంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని 21 సెంటర్ల లో పని చేస్తున్న దాదాపు 50 మంది కౌన్సిలర్లు మరియు సిబ్బంది ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) దేశవ్యాప్తంగా తీసుకొచ్చిన నిబంధనలలో భాగంగా యూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలల్లో రెగ్యులర్ డిస్టెన్స్ కోర్సులు నిర్వహించాలని ఈ మధ్యకాలంలో ఒక జీఓ తీసుకువచ్చారని, ఈ జీఓతో ఉన్నత విద్య అభ్యసించాలనే కళ పేద విద్యార్థులకు అందని ద్రాక్షలాగ మారిందన్నారు.గతంలో కాకతీయ యూనివర్సిటీ ఉమ్మడి జిల్లాలో కరీంనగర్, వరంగల్, ఖమ్మం, అదిలాబాద్ పరిధిలో ఉండేవని, కరీంనగర్ జిల్లాకు శాతవాహన యూనివర్సిటీ వచ్చినప్పటికీ డిస్టెన్స్ కోర్సులు మాత్రం కేయూ పరిధిలోనివి నడుస్తున్నాయని,శాతవాహన యూనివర్సిటీలో డిస్టెన్స్ కోర్సులు ఇంకా ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు. యూజీసీ నిర్ణయంతో కరీంనగర్ జిల్లాలోని పలు అధ్యయన కేంద్రాలలో డిగ్రీ, పీజీ, కోర్సుల్లో ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. మాంచెస్టర్ ఆఫ్ ఇండియా గా పేరుపొందిన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నాలుగు లక్షలకు పైగా జనాభా ఉందని, వివిధ కారణాలతో చదువు ఆపేసిన విద్యార్థులకు, నిరుద్యోగులకు, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కేయూ దూర విద్య అధ్యయన కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతున్నదని ఆయన అన్నారు. సుమారు గత ఇరవై ఆరు సంవత్సరాల కాలం నుండి గోదావరిఖని డిగ్రీ కళాశాలలో కేయూ దూర విద్యా అధ్యయన కేంద్రం నడుస్తున్నదని, ఎంతో మంది విద్యార్థులు ఈ అధ్యయన కేంద్రంలో డిగ్రీలు పూర్తి చేసి జీవితంలో ఉన్నత స్థాయిలో, ఒక ఉన్నత స్థితిలో స్థిరపడ్డారని ఆయన అన్నారు. ముఖ్యంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం సింగరేణి బొగ్గు బావులు, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సిఎల్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించిన అనేక మంది ఉద్యోగులు ఈ అధ్యయన కేంద్రంలోనే చదివి ప్రమోషన్లు పొందారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం స్థానిక పాలకులు, ప్రజాప్రతినిధులు, మరియు మాజీ ప్రజాప్రతినిధులు కూడా ఇక్కడి స్టడీ సెంటర్లో విద్యనభ్యసించారని ఆయన అన్నారు.కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న స్టడీ సెంటర్ల లో విద్యను అభ్యసించాలంటే చాలా దూరం వెళ్ళవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన అన్నారు. దాదాపు 40 నుండి 70 కిలోమీటర్ల దూరంలో కేయూ పరిధిలో నడుస్తున్న మూడు జిల్లాల్లో దూరవిద్య అధ్యయన కేంద్రాలు ఉన్నాయని, విద్యార్థులను, నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లోనే పాత పద్ధతి లాగా ఎస్డిఎల్సిఈ స్టడీ సెంటర్ ను యదావిధిగా కొనసాగించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ పక్షాన మరియు స్థానిక విద్యార్థుల, నిరుద్యోగుల ద్వార వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ లను కోరడం జరిగిందని ఆయన ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

# మహిళలు, విద్యార్థులకు రక్షణగా షీ టీంలు




**పెద్దపల్లి :** మహిళలు, విద్యార్థులకు రక్షణగా షీ టీంలు అండగా ఉంటూ సహకరిస్తాయని షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య అన్నారు. సోమవారం పట్టణంలోని చింతలవాడలో గల రైసింగ్ సన్ స్కూల్ విద్యార్థులకు షీ టీంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా షీ టీం మెంబెర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలు, ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923 700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలుపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు , లోన్ యాప్స్ పేరు తో మోసాలకు గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలన్నారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. అమ్మాయిలకు ఎలా జాగ్రత్తగా ఉండాలో వివరించారు. షీ టీమ్ సభ్యులు సురేష్ , మౌనిక మరియు కరస్పండెంట్ సాయిద్ అహ్మద్, హెడ్ మాస్టర్ హకీమ్ ఖాన్, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫాం హౌస్ కే పరిమితమైన కేసీఆర్‌కి ప్రతిపక్ష హోదా ఎందుకు

**సిద్దిపేట :** గజ్వేల్ (మం) రిమ్మనగూడ గ్రామంలోని ఓ ప్రైవేటు హ్పటల్ లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మీడియా తో మాట్లాడారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ హాజరయ్యారుఎ.
మహేష్ కుమార్ మాట్లాడుతూ ఫాం హౌస్ కే పరిమితమైన కేసీఆర్ కి ప్రతిపక్ష హోదా ఎందుకు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాం హౌస్ లో కేసీఆర్ సేద తీరుతున్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ దుకాణం బంద్ అయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బిఆర్ఎస్- బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీజేపీకి బిఆర్ఎస్ పార్టీ మద్దతిస్తుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారు. తెలంగాణలో 8 మంది బిజెపి ఎంపీలు ఉంటే బడ్జెట్ లో రాష్ట్రానికి గాడిద గుడ్డు తెచ్చారని అన్నారు. ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం అనవాయితీ.

## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (జీ )నుండి (ట ) మరియు 22 (2) (జీ) ఢ ( ఎ), ఢ 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఔనీ ఎచీ ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం. 12-02-2025 ఉదయం 6:00 నుండి 27-02-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించ కూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు 12-02-2025 ఉదయం 6 గంటల నుండి తేదీ: 27-02-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 టఎ (ం), 45టఎ (ం), 65టఎ (ం), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ ఢ కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఢపై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 బి.ఎన్.ఎస్, సెక్షన్ 70(ం), 70(ః) 70 అ, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు

## నష్టాల్లో కొనసాగుతున్న వంకాయ పంట

**కాకినాడ :** నల్లజర్ల మండలం అనంత పల్లి లో రైతులు మరో మారు వంగతోటను దున్నేస్తున్నారు. తెల్ల వంకాయ ధర ఇటీవల కాలంలో రెండు రూపాయలకు పడిపోవడంతో తాజాగా నీలం వంకాయ కూడా కేజీ మూడు రూపాయలకు చేరుకోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికి వచ్చే సమయం నాటికి రోజు ఏదో ఒక మూలన ఈ ఘటన జరగడంతో రైతులు ఆందోళన బాట పడుతున్నారు.

## సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



**సికింద్రాబాద్ :** గత పదేళ్ళ కాలంలో సికింద్రాబాద్ లో తాము ప్రారంభించిన చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నిరాటంకంగా కొనసాగిస్తామని, అందుకు ఎన్ని కష్టాలైన ఎదుర్కొనేందుకు సిద్దమని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అన్నారు. సితాఫల్ మండీ డివిజన్ పరిధిలోని భవానీ నగర్ లో రూ.20 లక్షల ఖర్చుతో నిర్మిస్తున్న సి.సీ. రోడ్డు నిర్మాణం పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. సితాఫల్ మండీ పరిధిలో అన్ని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. కార్పొరేటర్ సామల హేమ తో పాటు జీ.హెచ్.ఎం.సీ.,జలమండలి, రెవిన్యూ అధికారులు విద్యా సాగర్, స్వర్ణ లత, కౌశిక్, కుశాల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ ఒద్దు అని అరవరోజు నిరసన

**సంగారెడ్డి :** ప్యారానగర్ డంపింగ్ యార్డ్ కి వ్యతిరేక పోరాటం పేరుతో గుమ్మడిదల మండల కేంద్రంలో రైతు ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ)ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అత్యధిక సంఖ్యలో మహిళలు, గ్రామ యువకులు రైతులు పాల్గోన్నారు. మాకొద్దు డంపింగ్ యార్డ్ అంటూ నినాదలాతో మండల కేంద్రంలో వీధి వీదికి ర్యాలీ జరిగింది. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల రైతులకు అటవీ లోని వన్యాప్రానులకు తీవ్ర నష్టం అంటూ నినాదాలు చేసారు. వెంటనే డంపింగ్ యార్డ్ను నిలిపివేయాలని డిమాండ్, డంపింగ్ యార్డ్ నుండి మా ప్రాంత ప్రజలను కాపాడండి. భవిష్యత్తు తరాలను కాపాడండి, డంపింగ్ యార్డ్ వల్ల మా పిల్లలా భవిష్యత్తును కోల్పోతాం. లోక్ సత్తా ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో ఏక వాక్య తీర్మానం పేరుతో డంపింగ్ యార్డ్ కి వ్యతిరేకంగా పోస్టల్ బాక్స్ ఏర్పాటు చేసారు. డంపింగ్ యార్డ్ నిర్మూలించే వరకు ఉద్యమం ఆపమని తేల్చి చెప్పారు.

## కుటుంబ కలహాలు,ఆస్తి తగాదాలతో మహిళ ఆత్మహత్యాయత్నం

**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం 15వ మెట్రో పాలిటీన్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో డీజిల్ పోసుకొని మహిళ ఆత్మహత్య యత్నం చేసింది. పోలీసులు స్పందించి మహిళను కాపాడారు. యాచారం మండలంలో మధన్ గౌరెల్లి కేస్లి తండా గ్రామానికే చెందిన కమల కు 35 ఏండ్ల క్రితం చంద్రియ నాయక్ వివాహం జరిగిందీ. వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. 20 ఏండ్లు కాపురం చేసిన తరువాత చంద్రియ నాయక్ మరో మహిళను వివాహం చేసుకున్నాడు. అప్పటి నుండి ఇద్దరూ వేరు వేరుగా ఉంటున్నారు..చంద్రియ నాయక్ కు రెండు ఎకరాల భూమి ఉంది. తన మొదటి భార్యకు ఇవ్వకుండా అమ్ముకోవాలని ప్రయత్నం చేస్తుండగా అడ్డుకుని కోర్టు లా కేసు వేసింది. కోర్టు లో కేసు నడుస్తుండగానే 20 గుంటల భూమి అమ్మేశారు. దింతో విసిగి పోయిన కమల ఇద్దరు లాయర్ల కు డబ్బులు ఇచ్చి ఎలాగైనా భూమి సాధించాలని ప్రయత్నం చేసింది.. నాలుగు సంవత్సరాల నుండి కోర్టు చుట్టూ తిరిగి విసుగు చెందిన కమల ఈ రోజు కోర్టు కేసు ఉన్నందున వచ్చి డీజిల్ పోసుకొని ఆత్మ హత్య యత్నం చేసింది పోలీసు అడ్డుకున్నారు. నా భర్త భూమి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు నాకూ న్యాయం చేయాలని డీజిల్ పోసుకొని చనిపోవాలనుకున్నాని కమల ఆవేదన వ్యక్తం చేసింది.

## కార్పోరేటర్‌పై పిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్న బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తాను చేసే తప్పులను సైతం చూసుకోవాలని హితవు పలికారు కాంగ్రెస్ పార్టీ నేతలు. బాలానగర్ డివిజన్లోని వినాయక నగర్ లో కార్పొరేటర్ రవీందర్ రెడ్డి నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలంటూ హైకోర్టు సెప్టెంబర్ లో ఆదేశాలు జారీ చేసిన క్షేత్రస్థాయిలో అధికారులు పట్టించుకోవడం లేదంటూ సోమవారం ప్రజావాణిలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు ఫిర్యాదు చేశారు కూకట్ పల్లి నియోజకవర్గ ఏ బ్లాక్ ఉపధ్యక్షుడు యుగేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధి అయ్యుండి అక్రమ నిర్మాణాలను సహకరిస్తున్న కార్పొరేటర్ పైన చర్యలు తీసుకునేందుకు అధికారులు భయపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిందిస్థాయి కోర్టును సైతం కార్పొరేటర్ తప్పుదోవ పట్టించారని అన్నారు . జోనల్ కమిషనర్ కు నేడు ఫిర్యాదు చేయడం తో దానిపైన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు ఆయన వెల్లడించారు.

## రాజేంద్రనగర్ లో రవాణా శాఖ అధికారుల దాడులు

**రంగారెడ్డి :** ప్రైవేటు ట్రావెల్స్ బస్సు లపై రవాణా శాఖ అధికారుల కొరడా ఝుళిపించారు. రాజేంద్రనగర్ లో తనిఖీలు చేసారు. తెలంగాణ రాష్ట్ర టాక్స్ కట్టకుండా తిరుతున్న నాలుగు బస్సులు సీజ్ చేసారు. రంగారెడ్డి జిల్లా ఉప రవాణా శాఖ అధికారి సదానందం ఆదేశాల మేరకు మేరుపు దాడులు నిర్వహించారు. వైఏఎస్ ట్రావెల్స్, ఎస్ఆర్ ట్రావెల్స్, ఎస్ఆర్ఎస్ ట్రావెల్స్, విజయానంద్ ట్రావెల్స్ బస్సులు సీజ్ చేసి సీజింగ్ యార్డ్ కు తరలించారు.

## అధికారి ఆడియో లీక్ అవినీతి భాగోతం బట్టబయలు

**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో ఓ అధికారి ఫోన్ సంభాషణ కలకలం రేపుతుంది. అడ్డగోలుగా చేస్తున్న అవినీతి భాగోతం బయటపడింది రుద్రారం గ్రామ పంచాయతీ అధికారి రాజ్ కుమార్ ఫోన్ సంభాషణ కలకలం రేపుతుంది, ఇందులో కీలకంగా కారోబార్ రాజు ప్రమేయం ఉన్నట్టు ఫోన్ సంభాషణలో స్పష్టం అవుతుంది. రాజకీయనాయకుల దగ్గరికి మీడియా జోలికి ఎందుకు, ఎవర్ని ఎవర్నో మేనేజ్ చేస్తున్నారు నాలుగు రూపాయలు నాకు ఇస్తే నేను చెయ్యినా.అంటూ గ్రామ పంచాయతీ అధికారి చేసిన సంబాషణ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది నేను ఎన్నో సెటిల్మెంట్ చేశాను నీకు చేయనా అని ఫోన్ సంభాషణ లో తేట తెల్ల మవుతుంది నా అన్నదండలు నీకు పుష్కలంగా నీకు ఉంటాయి నేను ఉండేది రెండు నెలలలో మూడు నెలలలో నీకు కావాల్సింది నేను చేస్తా, నాకు కావలసింది నాకు చెయ్ అని ఆ వ్యక్తి ఫోన్ చేస్తే అంతలా భయపడాల్సిన అవసరం ఆ అధికారికి ఎందుకు వచ్చిందో ఫోన్ సంభాషణలో విస్తూ పోయే నిజాలు .పటాన్ చెరు మండలంలోని అన్ని గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం అవుతుందని 30 సంవత్సరాలుగా కొలిక్కిరని అక్రమ గ్రామ పంచాయతీ వెంచర్ లలో కూడా అడ్డగోలుగా పర్మిషన్లు ఇచ్చి లక్షలు దండుకున్నరని ఆరోపణలు ఉన్నాయి.

# ప్రేమ పెళ్లి.. ఆ ఒక్కటే వెలితిగా ఉంది.. అందుకే సినిమాలకు బ్రేక్ ఇచ్చా!



పద్మప్రియ ఒకప్పుడు మలయాళంలో టాప్ హీరోయిన్. తెలుగులో శీను వాసంతి లక్ష్మి అందరి బంధువయ, పటేల్ సర్ చిత్రాల్లోనూ నటించింది. ఈమె తన చిరకాల మిత్రుడు జాస్మిన్ షాను ప్రేమించి పెళ్లి చేసుకుంది. పెళ్లై రెండు దశాబ్దాలవుతున్నా వీరికి ఇంతవరకు సంతానం లేదు. ఆ ఒక్క ముచ్చట కూడా తీరిపోయుంటే తన జీవితం మరింత సంతోషమయమై ఉండేదంటోంది పద్మప్రియ. తాజాగా ఈమె ఓ ఇంటర్వ్యూలో ఎన్నో ముచ్చట్లను పంచుకుంది. పద్మప్రియ మాట్లాడుతూ.. ఎన్నో సినిమాలు చేయాలనుకున్నాను. కానీ అదే సమయంలో బ్రేక్ తీసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఎందుకంటే నటిగా నా ప్రయాణం అంత సులువుగా ఏమీ సాగలేదు. ఎన్నో ఛాలెంజింగ్ రోల్స్ చేసినప్పటికీ మంచి అవకాశాలు అంత త్వరగా వచ్చేవి కావు. అందుకే బ్రేక్ తీసుకున్నాను. అంతేకాదు.. ముప్పై దాటిందంటే హీరోయిన్లు కనుమరుగవుతూ ఉంటారు. అందుకే నా అంతట నేనే సైడ్ అయిపోయా! అయినా ఇలాంటి బ్రేక్స్ తీసుకోవడం యాక్టర్స్‌కు అవసరం అని నా అభిప్రాయం. ఇప్పుడైతే నాకు పిల్లలు కావాలనుంది. అమ్మ అని పిలిపించుకోవాలని ఆశగా ఉంది. ఒకప్పుడు పెళ్లే వద్దనుకున్నాను.. కానీ వైవాహిక బంధంలోకి అడుగుపెట్టాను. సినీ ఇండస్ట్రీలోకి రాకూడదనుకున్నాను.. కానీ వచ్చాను. బ్రేక్ తీసుకున్నప్పుడు కూడా మళ్లీ సినిమాలు చేయొద్దనుకున్నాను కానీ చేశాను. అందుకే జీవితం ఎప్పుడు? ఎలా? ఎటువైపు మలుపు తిరుగుతుందో మనం చెప్పలేం అంటోంది పద్మప్రియ. ఈమె అమృతం, కరుత పక్షికల్, మిరుగం, పళస్సి రాజాచ తమాషు, ఒరు తెక్కన్ తల్లు కేస్ వంటి మలయాళ చిత్రాలతో పాటు తంగ బీన్‌కల్, క్రాస్‌రోడ్ వంటి తమిళ సినిమాల్లోనూ యాక్ట్ చేసింది. 2014లో జాస్మిన్ షాను పెళ్లాడింది.



# నవంబర్ నుంచి 'దేవర2' షూటింగ్?

ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' భారీ అంచనాల మధ్య వచ్చి బాక్సాఫీస్ దండయాత్ర చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాకు భారీ కలెక్షన్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, 'దేవర పార్ట్-2' స్క్రిప్ట్ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. స్క్రీన్ ప్లే, కీలక సన్నివేశాలను ఆసక్తికరంగా మలిచేందుకు డైరెక్టర్ కొరటాల శివ, తన టీమ్‌తో గత కొన్ని వారాలుగా వర్క్ చేస్తున్నారు. అయితే ఈ ఏడాది నవంబర్ నుంచి ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇంకా అధికారిక అప్‌డేట్ రానప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఈ వార్త వైరల్‌గా మారింది. కాగా ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటించారు. సైఫ్‌అలీ ఖాన్ విలన్ పాత్ర పోషించారు. అనిరుధ్ మ్యూజిక్ అందించారు. అలాగే, ఈ చిత్రంలో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, అజయ్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. తాజాగా 'వార్-2' షూటింగ్ పూర్తిచేసుకున్న ఎన్టీఆర్, ప్రస్తుతం ప్రశాంత్ నీల్‌తో చేసే సినిమాపై దృష్టి పెట్టారు.

# మెగా అభిమానులకు అల్లు అరవింద్ క్షమాపణలు..

## చరణ్‌ను తక్కువ చేసి..!



ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మెగా అభిమానులకు క్షమాపణలు చెప్పాడు. రామ్‌చరణ్ ను చులకన చేసి మాట్లాడలేదని, తన మాటల్ని తప్పుగా అర్థం చేసుకుని ట్రోల్ చేస్తున్నారని వాపోయాడు. సోమవారం జరిగిన తండేల్ ఈవెంట్‌లో అల్లు అరవింద్ మాట్లాడుతూ.. ఈ మధ్య తండేల్ సినిమా ప్రమోషన్స్‌లో నేను రామ్‌చరణ్ స్థాయి తగ్గించానని ట్రోల్ చేశారు. కానీ నేను దిల్ రాజుగారి పరిస్థితి గురించి మాత్రమే మాట్లాడాను. దిల్ రాజు ఒక్క వారం రోజుల్లోనే కష్టాలు, నష్టాలు, ఇన్‌కమ్ ట్యాక్సులు అన్నీ అనుభవించారన్నాను. ఇది ఉద్దేశపూర్వకంగా అనలేదు. అయినా దానికి కొందరు మెగా అభిమానులు ఫీలైపోయి నన్ను ట్రోల్ చేశారు. చరణ్ నాకున్న ఏకైక మేనల్లుడు. తను నాకు కొడుకులాంటోడు. నేను చరణ్‌కు ఏకైక మేనమామను. ఉద్దేశపూర్వకంగా నేను ఏదీ అనలేదు. మీ మనోభావాలు దెబ్బతినుంటే క్షమించండి. ఇక్కడితో ఆ విషయాన్ని వదిలేయండి అని అల్లు అరవింద్ కోరారు.



# లెక్కల మాస్టర్ 'లెక్క' తప్పు

అల్లు అర్జున్‌ను ఏకంగా సీనియర్ నటుడు ఎస్వి రంగారావుతో డైరెక్టర్ సుకుమార్ పోల్చడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అల్లు అర్జున్ – సుకుమార్ కలయికలో తెరకెక్కిన పుష్ప 2 భారీ విజయం సాధించిన నేపథ్యంలో శనివారం సక్సెస్ మీట్ ను ఏర్పాటు చేసారు. గతంలో జరిగిన తప్పిదాలను దృష్టిలో ఉంచుకొని , ఈసారి ఎలాంటి హడావిడి , ఆర్భాటాలు చేయకుండా చాల సింపుల్ గా , రహస్యంగా ఈవెంట్ జరిపారు. కాగా ఈవెంట్ లో సుకుమార్ మాట్లాడుతూ.. అల్లు అర్జున్ ను ఏకంగా రంగారావుతో పోల్చడం పై చాలామంది విమర్శలు చేస్తున్నారు. భారతీయ చలన చిత్ర రంగంలోనే ఎస్వీఆర్‌ని కొట్టే ఆర్టిస్టు ఇప్పటి వరకూ పుట్టడు.. పుట్టబోడు. అలాంటి ఎస్వీఆర్ తో బన్నీని పోల్చడం ఏమాత్రం బాగాలేదు. ఒకవేళ అభిమానులు సుకుమార్ దగ్గర ఈ విషయాన్ని సరిగ్గా చెప్పినట్టే ప్రస్తావించి, తమ అభిమానాన్ని చాటుకొని ఉండొచ్చు. కానీ.. దాన్ని సుకుమార్ మనసులోనే దాచుకోవాల్సింది. ఎందుకంటే సుకుమార్ లాజిక్కుల్లో దిట్ట. ఎస్వీఆర్ బన్నీ.. పోలిక లేదు కదా.. అని మనసులోనే అనుకొని, దాన్ని అక్కడే నిక్షిప్తం చేయాల్సింది. దాన్ని అందరి ముందూ బయట పెట్టాడు. అప్పటికప్పుడు ఈ పోలిక వేదిక ముందున్నవాళ్లనీ, ముఖ్యంగా అల్లు అర్జున్‌నీ, ఆయన అభిమానుల్ని సంతోషపరిచి ఉండొచ్చు,. కానీ కాసేపయ్యాక ఆలోచిస్తే.. 'ఈ పోలిక ఎంత దారుణం' అని స్వయంగా సుకుమార్‌కే అనిపించి ఉండొచ్చు అని నెటిజన్లు కామెంట్స్ వేస్తున్నారు.

# నిరూపిస్తే ఇండస్ట్రీ వదిలేసి వెళ్ళిపోతా



టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ నటించిన లేటెస్ట్ మూవీ లైలా. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్న విశ్వక్ సేన్.. ఈసారి లైలాగా ఆకట్టుకోవడానికి రెడీ అవుతున్నారు. ఈ సినిమాలో లేడీ గెటప్ లో కనిపించనున్నాడు విశ్వక్ సేన్. ఈ సినిమా ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమా ఇప్పుడు చిక్కుల్లో పడింది. లైలా సినిమాను బాయ్ కాట్ చేయాలంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది. దానికి కారణం సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నటుడు పృథ్వీ చేసిన కామెంట్స్.. సినిమా మొదలయ్యేటప్పుడు 150గొర్రెలు ఉన్నాయి. సినిమా చివరికి 11 గొర్రెలు అయ్యాయి అంటూ పృథ్వీ చేసిన కామెంట్స్ ఇప్పుడు దుమారాన్ని రేపాయి. దాంతో సోషల్ మీడియాలో బాయ్ కాట్ లైలా అనే ట్యాగ్ ట్రెండ్ అవుతుంది. దీని పై హీరో విశ్వక్ సేన్, నిర్మాత సాహు క్లారిటీ ఇచ్చారు . ఈ మేరకు ఓ ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేశారు. దాంట్లో హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. ఆ పలాన వ్యక్తి స్టేజి మీద ఏం మాట్లాడుతాడు అనేది మేము ఎలా కంట్రోల్ చేయగలుగుతాం. ఆయన స్టేజ్ మీద మాట్లాడుతున్నప్పుడు నేను, నిర్మాత సాహు గారు చిరంజీవి గారిని రిసీవ్ చేసుకోవడానికి బయటకి వెళ్ళాము. ఫంక్షన్ అయిపోయిన తర్వాత ఇంటికి వెళ్లి చూస్తే సోషల్ మీడియా అంతా బాయ్ కాట్ లైలా అని కనిపించింది. మ్యాటర్ ఏంటి అని ఆరా తీస్తే అప్పుడు విషయం మాకు అర్థమైంది. ఆయన మాట్లాడుతున్నప్పుడు మేము అక్కడే ఉంటే కచ్చితంగా ఆపేవాళ్ళం లేదంటే అక్కడే క్షమాపణ చెప్పే వాళ్ళము. ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి చదువు సంస్కారం నేను నేర్పియలేను కదా. స్టేజ్ మీద మాట్లాడిన ఆ వ్యక్తి అనుభవం అంతా వయసు లేదు నాకు. ఆయన అలా ఎందుకు మాట్లాడారు అనేది మాకు తెలియదు. సినిమాలో నటించాడు కాబట్టి స్టేజి మీదకి పిలిచి మాట్లాడమని చెప్పాము అంతేకానీ ఆయన ఏం మాట్లాడుతాడు అనేది మేము కంట్రోల్ చేయలేము. ఎవరో ఒకరు చేసిన తప్పుకు మా సినిమాను బలి చేయొద్దు అని మిమ్మల్ని రిక్వెస్ట్ చేయడానికి మీడియా ముందుకు వచ్చాము.. సినిమాలో ఎన్ని గొర్రెలు ఉంటాయో.. చివరకు వచ్చేసరికి కూడా అన్ని గొర్రెలు మాత్రమే ఉంటాయి. మా సినిమా ఈవెంట్ లో జరిగింది కాబట్టి నేను సారీ చెప్తున్నాను. దయచేసి మా సినిమాను చంపేయకండి. మాది సినిమా ఈవెంట్ రాజకీయాలు మాట్లాడకూడదు.. కానీ అనుకోకుండా అలా జరిగింది. నాకు రాజకీయాలు మాట్లాడేంత అనుభవం కూడా లేదు. ఆయన మాట్లాడేటప్పుడు నేను ఎదురుగా ఉన్నానని నిరూపిస్తే ఇండస్ట్రీ వదిలేసి వెళ్ళిపోతా.. అని విశ్వక్ సేన్ అన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com